
సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/

శనివారం • 17 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 201 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

ఈ పోలీస్ రౌడీ షీటర్
ఔరా ! ఏమి ఈ వింత

లీడర్ ప్రత్యేకం



ఒక పక్క చూస్తే పీఎం పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్...మరో పక్క చూస్తే నగరంలో పోలీసు ఉద్యోగం...ఔరా ! ఎంత వింత....ఎక్కడైనా పోలీసు ఉంటాడు...రౌడీ ఉంటాడు...కానీ రౌడీ పోలీస్‌లు ఉండడం మాత్రం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే సాధ్యం. అందులోనూ కబ్జాలకు నిలయమైన విశాఖలో ఇంకా సాధ్యం. అలాంటి విడ్డూరాలు జరగడం అతిశయోక్తి కాదనేది తెలియాలంటే ఈ ఖతర్నాక్ కానిస్టేబుల్ గురించి తెలుసుకోవాల్సిందే. కబ్జాల విషయంలో ఆరితేరిపోయిన అతను చేస్తున్న అరాచకాలు అన్నీ ఇన్నీ కావు. అయినా సరే పోలీస్ బాస్‌లు అతడిని దండించరు. పైగా కనికరించి రౌడీషీట్ తెరిచే ఉన్నా ఉద్యోగంలో కొనసాగనిస్తుంటారు. వివరాల్లోకి వెళ్తే..

తన్నీరు ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి వృత్తి రీత్యా ఏఆర్ కానిస్టేబుల్. అయితే అతని వక్రబుద్ధి పోలీసు ఉద్యోగంలో బాధ్యతా యుతంగా పని చేయనివ్వలేదు. అక్రమార్జన వైపు దృష్టి సారించి దానికి కబ్జాలే మేలనుకున్నాడు. అంతే అనుకున్నదే తడవుగా మధురవాడ సమీపంలో గల వికలాంగుల కాలనీ లక్ష్యంగా చేసుకుని కబ్జాలకు తెగబడ్డాడు. సర్వే నెంబరు 336లో వికలాంగులకు ఇచ్చిన స్థలాల్లో 5 సార్లు భూకబ్జాలకు పాల్పడి సంచలనం సృష్టించాడు. అక్కడ ఎల్‌పీ నెం. 44/92 ఫేజ్ 1లో 161 ప్లాట్లు, ఎల్‌పీ నెం. 18/91 ఫేజ్ 2లో 145 ప్లాట్లు ఉన్నాయి. అతగాడి గురంతా ఆ ప్లాట్లపైనే. ఆయనపై ఇప్పటి వరకు నాలుగు ల్యాండ్ గ్రాబింగ్ కేసులు ఉన్నాయి. అంతేనా పోలీసు ఉద్యోగంలో ఉన్న అతను ఇలా దౌర్జన్యం, రౌడీయిజం చేయడంతో అతడిపై మిగతా 2లో ▶

చాలా ఇబ్బందులు పడుతున్నాం



నిజమైన వికలాంగులుగా ఉన్న మేము ఇల్లు కట్టుకోవాలంటే అనేక సమస్యలు సృష్టించబడతాయి. అదే ఆక్రమణదారులకు మాత్రం రెవెన్యూ అధికారులు ముడుపులు తీసుకొని వారికి అండగా వుంటున్నారు. తమ లాంటి వారు అనేక మంది బాధితులుకి పట్టాలున్న ఇల్లు కట్టుకోవాలంటే నానా ఇబ్బందులు పడుతున్నాం. మాకు న్యాయం చేయండి.

– బుద్ధా జగ్గారావు, బాధితుడు
(వికలాంగుల కాలనీలో ప్లాట్ నెం.151)

లూలూ.. వెనక్కి వెళ్లూ..



నేర చరిత్ర వున్న లూలూ సంస్థకి బీచ్‌రోడ్‌లోని రూ. 1000 కోట్ల విలువైన ఏపీఐఐసి భూమిని దారాదత్తం చేయడానికి వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం మొదలైంది. దీంట్లో భాగంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు వంశీకృష్ణ శ్రీనివాస్ సారథ్యంలో పెద్ద సంఖ్యలో ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళి డిఆర్వోకు మెమొరాండం సమర్పించారు.

పూర్తివార్త 3లో

లీడర్ పరిశోధనకు కొనసాగింపు

లంచం తీసుకోవడమే ఆనందం

స్టింగ్ ఆపరేషన్‌లో దొరికిన యూనియన్ నాయకుడు
ఆనందరావు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వామనరావు



విశాఖసిటీ,న్యూస్‌లీడర్ : ఉద్యోగాలిప్పిస్తామని, ఎక్స్‌గ్రేషియా, ఈఎల్, పిఎఫ్, గ్రాడ్యుయిటీవంటివి ఇప్పిస్తానని చెప్పి ఒకే కుటుంబానికి చెందిన వేర్వేరు వ్యకు ‌నుంచి అయిదు లక్షలు లంచం తీసుకున్న జీవిఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఆనందరావు పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వామనరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విఎంసీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొండి కాంతమ్మ అనే మజ్దూర్ ఉద్యోగి జీవీఎంసీలో విధి నిర్వహణలో వుండగా చనిపోయిందన్నారు. ఈమె కుమారుడు కృష్ణమూర్తి భార్య ఆదిలక్ష్మిని కూతురుగా చిత్రీకరించి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మపలికి మూడులక్షలు లంచం తీసుకున్నాడన్నారు. ఈ వ్యవహారంలో ముందు కృష్ణమూర్తికి దొంగ వయస్సుధృవీకరణ పత్రం జతచేసి తల్లి ఉద్యోగాన్ని మిగతా 2లో ▶

పీఎన్బీ వెంటే మరో 30 బ్యాంక్‌లు !

నీరవ్ మోదీ ప్రకంపనలు
వారిని భారత్‌కు రప్పించడం అంత ఈజీ కాదు



ముంబై : పది రోజుల క్రితం తమ బ్యాంకులో రూ. 280 కోట్ల మేరకు మోసం జరిగిందని దేశంలో ఎస్బీఐ తరువాత రెండో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంకు సంచలన ప్రకటన చేసింది. రూ.280 కోట్ల మోసం కాస్తా ఇప్పుడు రూ.11,300 కోట్లకు పెరిగింది. ఈ మొత్తం మరింతగా పెరుగుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తుండగా, ఇప్పుడు మరో వార్త మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ మొత్తం కుంభకోణం వెనుక పంజాబ్ నేషనల్ బ్యాంకుతో పాటు మరో 30 వరకూ బ్యాంకులు ఉండవచ్చని భావిస్తున్నారు. యూనియన్ మిగతా 2లో ▶

నష్టం 11 వేల కోట్లు, పరిహారం 2 కోట్లు
ఇన్సూరెన్స్‌కూ నోచుకోని పంజాబ్ నేషనల్ బ్యాంకు

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఇటీవల జరిగిన భారీ కుంభకోణం బ్యాంకు మీద తీవ్ర ప్రభావం చూపనుంది. బ్యాంకు పరంగా జరిగిన కుంభకోణాల వల్ల ప్రభావం పడకుండా ఉండేలా అన్ని బ్యాంకులు బీమా సేవలను వినియోగించుకుంటాయి. పంజాబ్ నేషనల్ బ్యాంకు కూడా అదే విధంగా బ్యాంకర్స్ ఇండెమ్నిటీ పాలసీ ఇన్సూరెన్స్ చేయించుకున్నా, ఆ మొత్తం చాలా తక్కువగా ఉండడం ఇప్పుడు నష్టపోయిన మొత్తం భారాన్ని మిగతా 2లో ▶

భూగర్భ డ్రైనేజీలో
ఏడుగురు కార్మికుల మృతి
చిత్తూరు జిల్లాలో తీవ్ర విషాదం

పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు మండలంలోని మొరం గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. శ్రీవెంకటేశ్వర హెచరీస్‌లో భూగర్భ వ్యర్థాలను శుభ్రం చేస్తుండగా ఏడుగురు కార్మికులు వూపిరాడక మృతి చెందారు. శుక్రవారం ఉదయం హేచరీస్ యాజమాన్యం ఆదేశాలతో కార్మికులు వ్యర్థాలను శుభ్రం చేసేందుకు డ్రైనేజీలోకి దిగారు. అందులోకి వచ్చే వ్యర్థాల్లో రసాయనాల కలవడంతో మొదట దిగిన నలుగురు కార్మికులు అందులోనే స్పృహ కోల్పోయారు. వాళ్లను పైకి లాగేందుకు ప్రయత్నించిన మరో ముగ్గురు కార్మికులు కూడా అపస్మారక స్థితికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు హుటాహుటిన అక్కడకు చేరుకుని మురుగు కాలువ పైకప్పును పెళ్లగించి వారిని వెలికితీశారు. వీరిని చికిత్స కోసం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా నలుగురు మార్గమధ్యలోనే మృతి చెందారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మరో కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనతో మొరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మైనర్ బాలికపై అత్యాచారం
ఆరిలోవలో ఘటన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని ఆరిలోవ పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్‌బాలికపై అత్యాచారంకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటుచేసు కుంది. బాలికను కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు పెయింటర్. తలిదండ్రులతో ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుడు మోహనరావుని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

జగమే మాయ!



నిజమైన గన్ కొనుక్కోండి సార్.. టాయ్ గన్‌కన్నా చాలా చీప్.. పిల్లలకు బాగా పనికొస్తుంది !

అప్పుడు రిషి చావుకు సమాధానం లేదు..
ఇప్పుడు శివ చెయ్యి పోగొట్టారు
విద్యార్థుల జీవితాలతో ఆటలు

గీతం... పెనుభూతం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: గీతం యాజమాన్యానికి విద్యార్థుల జీవితాలతో ఆటలాడడం అలవాటుగా మారిపోయింది. న్యాయం అన్నది గీతం చరిత్రలో కనబడదు. గత కొద్ది రోజుల క్రితం తీవ్రమైన మందలింపు, నిర్లక్ష్యం కారణంగా గీతం వర్సిటీ బీ ఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న రిషి కుమార్ అనే విద్యార్థి జీవితాన్ని పొట్టన పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా గీతం ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం ఒక విద్యార్థి చెయ్యి పోగొట్టుకునేలా చేసింది. ఇలా నష్టపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు వర్సిటీ ముందు ధర్నా చేయడం తప్పితే గీతం యాజమాన్యం నుంచి మాత్రం ఎప్పుడూ సానుకూల స్పందన లభించలేదు. తమకు జరిగిన అన్యాయానికి తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కనిపించడం లేదు.

శివవరప్రసాద్ చెయ్యి ఎందుకు తొలగించేశారు?

తాజా ఘటనకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే నగరానికి చెందిన పలమశెట్టి శివ వరప్రసాద్ పెదనరవలోని బెహరా పాలిటెక్నిక్ కాలేజిలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. పేదవాడైనప్పటికీ తనకు తానే జీవిత పాఠాలను నేర్చుకున్నాడు. విద్యార్థిగా ఉంటూనే ఆటో నడుపుకుంటున్నాడు. తనపై ఆధారపడ్డ మిగతా 2లో ▶

సంచలన వార్తాపత్రిక

లీడర్ క్లాసిఫైడ్స్

2

విశాఖపట్నం | శనివారం 17-2-2018 | Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM's TRANSMIT SERVICES
Opp. Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300

GENERAL

LOANS..LOANS
వ్యాపారం/చదువు/పెళ్ళి అవసరాలకు 5 Crores వరకు House/Flat/ Vuda Sites పై Mortgage Loans. House/Flat/Site కొనుగోలు కొరకు Loans. Income tax లేనివారు Cibil Problem వున్నవారు కూడా సం॥
91330 19488

WANTED

కావలెను
ఎస్.కోట నందు ప్రముఖ ధాబా లో పనిచేయుటకు చైనీస్, తందూరి, నార్త్ ఇండియన్ మాస్టర్లు అనుభవం కలవారు కావలెను.
99499 68519
79955 79121

కావలెను
పూర్ణామార్కెట్‌లో పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది కావలెను సిటీ లిమిట్స్‌లో కలవారికి ప్రాధాన్యం
94414 54063
98485 61212

EDUCATION

వెన్నెల ఫంక్షన్ హాల్ ఫ్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏసీ బాంకు
ఎన్.ఏ.డి. జంక్షన్, వైజాగ్.
అతితక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్ ఆఫీసులకు ఫుడ్ సప్లయ్, హోటల్‌లో రూ. 79/-లకే 30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155

BUSINESS OFFER
ఇంటి వద్ద ఉంటూ ఎలాంటి మెషనరీ లేకుండా ఆడ, మగవాళ్ళు పవర్‌గార్డ్స్ తయారు చేయండి. మెటీరియల్ మేమే ఇస్తాం. తయారైనవి కొంటాం. నెలకు అధిక ఆదాయం.
99896 83543

HOUSE FOR SALE
60 గజాలలో ఇండివిడ్యువల్ ఇల్లు MRO ఆఫీస్ ఎదురుగా సీతమ్మధార, పాత ఈనాడు దగ్గర, విశాఖపట్నం అమ్మకం.
70938 13394
78010 78360

డ్రైవర్లు కావలెను
OLA & UBER
టాక్సీ నడుపుటకు బ్యాడ్జి కలిగి అనుభవం గల డ్రైవర్లు వెంటనే కావలెను
జీతం : రూ. 12,000/-
99662 25019

రిసెప్షనిస్ట్ (M) కావలెను
శ్యామ్ డార్మెటరీ
2వ అంతస్తు, టైటాన్ షోరూం బిల్డింగ్ ద్వారకానగర్, వైజాగ్.
92466 15866

టైలర్స్ కావలెను
నైటీస్ కుట్టుటకు అనుభవం గల టైలర్స్
మర్రిపాలెం ఏరియా, పిఎఫ్ ఆఫీస్ దగ్గరలో పనిచేయుటకు కావలెను.
89789 18337

EDUCATION
డిగ్రీ రెగ్యులర్ లేదా డిస్టెన్స్‌లో చదివి డిస్కంటిన్యూ అయిన వారికి ఒకే సంవత్సరంలో డిగ్రీ పూర్తి. AU డిస్టెన్స్ (పాస్ గ్యారంటీ కోచింగ్/గైడెన్స్)
BA/B.Com/B.Sc/MA/M.Com/M.Sc, Diploma/B.Tech/10th/Inter
98487 21118
99850 61118

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
(T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.)
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

బ్యాంక్ గోల్డ్ లోన్స్
- అకౌంట్ అవసరం లేదు
- అత్యధిక గ్రాము రేటు, అతి తక్కువ వడ్డీ.
- మీ బంగారు ఆభరణాలను ఇతర సంస్థల నుండి ఉచితంగా బదిలి చేయబడును

97041 91234

హోమియో
చర్మ, కీళ్ళు, గ్యాస్ట్రిక్, షుగర్, బిపి, ఉబ్బసం, థైరాయిడ్, కిడ్నీ, గర్భాశయ, మానసిక, శారీరక వ్యాధులు, ఎలర్జీ, ఆస్థమా మొదలగు దీర్ఘవ్యాధులకు
అభినందన
హోమియో క్లినిక్
డా॥ మోటూరి శ్రీరామకృష్ణ MD
వారణాసి మెజెస్టిక్, 2వ లైను, ద్వారకానగర్, పిజ్జాహట్ ఎదురుగా, విశాఖపట్నం - 16
9290128515
8019141135
అన్ని వ్యాధులకు తక్షణమే సంప్రదించండి

LEASE / RENT
అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఇన్ గేట్ ఎదురు రోడ్డులో 4 ఫ్లోర్స్ 10000 Sft గల బిల్డింగ్ (గణేష్ స్వీట్స్ ఎదురుగా) హాస్పటల్స్, స్కూల్స్, ఆఫీస్‌లకు అనువైనది.
92466 73199
94945 83444

లీడర్ చదవండి ! చదివించండి!!

WATED
FANS, COOLERS, MIXI, MICROOVEN, Repairs చేయుటకు Experienced Field Technicians కావలెను. Two Wheeler Compulsary. Salary up to 12,000/- ఏదైనా ITI చేసినవారు Helpers కావలెను. Gajuwaka & Maddilapalem Area వారు కావలెను. Salary up to 8000/-
92926 50065
85002 63672

FREE TRAINING&JOBS
అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్
B.COM GRADUATES
ఎస్.సి అభ్యర్థులు మాత్రమే.
టైలరింగ్
మహిళలు మాత్రమే.
శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇప్పించబడును.
సూర్య బీర్ ఫ్యాషన్స్,
గుంటూరు సాయి మెస్ పక్కన, శివాలయం దగ్గర, శంకరమఠం రోడ్, వైజాగ్
98852 13435
70939 40883

లీడర్ చదవండి ! చదివించండి!!

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999

లెక్చరర్ల శిక్షణా సంస్థ
ఐఐటీజెఇఇ-అడ్వాన్స్ /మెయిన్స్ & నీట్ లెక్చరర్లకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బాటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + స్పోకెన్ ఇంగ్లీష్ + స్పోకెన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్‌లందు 75 రోజులు, 700 గంటలు ప్యాకేజీ ట్రైనింగ్ (హైదరాబాద్) బిఐరావు
94402 79283
98855 26890

ఔరా ! ఏమి ఆ కథ

(మొదటిపేజీ తరువాయి)

రౌడీ షీట్ తెరిచి (రౌడీ షీట్ నెం.1/2011) ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. పీఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్ ఉమామహేశ్వరరావుపై 2008లో క్రైం నెం.85, 2009లో క్రైం నెం.289, 2010లో క్రైం నెం.480 కేసులు నమోదయ్యాయి. 353,508,447,341,ల్యాండ్ గ్రాబింగ్ సెక్షన్లు నమోదు చేశారు. అయినా సరే అతడు ఏ మాత్రం మారలేదు. వాస్తవంగా ప్రభుత్వ ఉద్యోగి పట్టా భూములు పొందేందుకు అర్హుడు కాదు. అందుకే ఇతడు నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్లు కబ్జా చేసేవాడు. రెవెన్యూ సిబ్బంది ప్రశ్నిస్తే వారిపై బెదిరింపులకు దిగేవాడు. ఇలా ఒకటి రెండు కాదు అనేక పట్టా భూములను ఆయన కబ్జా చేసి యథేచ్ఛగా విక్రయించుకున్నాడు. ఇదిలావుండగా ఎక్కడైతే వికలాంగుల భూమిని కబ్జా చేసి అమ్ముకుంటున్నాడో అక్కడే ఒక ఇల్లు కూడా కట్టుకుని స్థిరపడ్డాడంటే ఆ భూముల విషయంలో అతడి విధానం ఎలా ఉందో అర్థమవుతుంది. అధికార దుర్వినియోగంతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే ఇలాంటి రౌడీ పోలీస్‌ను సస్పెండ్ చేయడం కాదు. డిస్మిస్ చేయాలి. కానీ పోలీసు ఉన్నతాధికారులు సస్పెన్షన్‌తో సరిపెట్టేశారు. ఇప్పుడు అదే అతడికి వరంగా మారిపోయింది. సస్పెన్షన్‌లో ఉన్నప్పుడే అతడి జులుంను ఎవరూ తట్టుకోలేకపోయారు. అలాంటిది ఉద్యోగం చేతిలో ఉంటే పట్టుకోగలమా. అందుకే అంతా అతడికి ఉద్యోగం తిరిగి ఇవ్వకూడదని మొక్కుకున్నారు. కానీ ఏం మాయ చేశాడో తెలియదు గానీ హ్యూమన్ రైట్స్ కోర్టు నుండి మళ్లీ పోస్టింగ్ తెచ్చుకొని విధుల్లో ఉద్యోగం వెలగబెడుతూ దర్జాగా ప్లాట్లు విక్రయాలు జరిపించేస్తున్నాడు. ప్రస్తుతం అతడు కబ్జాలకు తెగబడిన లేఅవుట్ పేదల కోసం వేసింది. అక్కడ ఈ పెద్ద మనిషి రాబంధులా వాలిపోయి వికలాంగుల భూములను కొట్టేసిన ఘనపాటి.ల

చట్టాన్ని ఎగతాళి చేస్తూ, కబ్జాలు చేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న పనిమంతుడు. ఆయన భూగాగోతాలు తవ్వినకొద్దీ కోకొల్లలుగా బయటపడుతున్నాయి. ఇకపోతే ఈ విషయంపై పోలీసు కమిషనర్ యోగానంద్ ప్రత్యేక దృష్టి సారించి ఆయన చేసిన కబ్జాలపై ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని, కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

లంచం తీసుకోవడమే ఆనందం

(మొదటిపేజీ తరువాయి)

కుమారుడుకి ఇప్పించే ప్రయత్నంచేసి దొరికిపోయాడన్నారు. ఇలా పలు దఫాలు కార్పొరేషన్‌ను మాయ చేసి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మపలికాడన్నారు. ఈతరుణంలో కాంతమ్మ కుమార్తె ఐందారు. మహాలక్ష్మీ కూడా వ్యవహారంలో ప్రవేశించింది. తన తల్లికి రావల్సిన ఈఎల్, పిఎఫ్, గ్రాడ్యుయిటీ, ఎక్స్‌గ్రేషియాలను సంతానమైన కుమార్తె, కుమారుడు ఇద్దరికీ సమానంగా పంచుతానని పంచాయితీ పెట్టి సెటిల్ చేసి, ఈడబ్బు ఇప్పించడానికి బందారు.మహాలక్ష్మీ కుమారుడి వద్ద నుంచి ఆనందరావు రెండు లక్షలు లంచంగా తీసుకున్నాడని తెలిపారు. కార్పొరేషన్ నుంచి రావల్సిన పరిహారాలకు సంభందించి ఒక్క రూపాయి కూడా ఖర్చు అవలేదని అలాంటిది రెండులక్షలు తీసుకున్న



లంచం తీసుకుంటున్న వీడియోను చూపిస్తున్న యూనియన్ నాయకులు వామనరావు

యూనియన్ నాయకుడు ఉద్యోగులును ఏస్థాయిలో దోచుకుంటున్నాడో ప్రజలు తెలుసుకోవాలన్నారు. బాధితులకు పరిహారం ఇప్పించకపోగా కనీసం ఇచ్చిన రెండులక్షలు ఇవ్వమంటే ఇవ్వను. దిక్కున్నచోట ఫిర్యాదు చేసుకో అని బాధితుడు నాగరాజుని బెదిరించాడన్నారు. వీడియో సాక్ష్యాదారాలతో మీడియా సమావేశం పెడతానని బాధితుడు చెప్పగా, అలాగైతే మీకు జీవీఎంసీ నుంచి రావల్సిన ఒక్కరూపాయి కూడా రానివ్వనని బాధితుడిని భయభ్రాంతులకు గురిచెయ్యడం ఎంతవరకూ సబబు అని ప్రశ్నించారు. యూనియన్ అధ్యక్షుడి హోదాలో వుంటూ ఇలాంటి దోపిడీ చర్యలకు కార్పొరేషన్ చరిత్రలోనే తొలిసారన్నారు.అధికారులు రికార్డులు తారుమారు చేయడానికి ప్రోద్భలం చేసిన ఎం.ఆనందరావు పై క్రిమినల్ చర్యలుతీసుకోవాలన్నారు. బాధితుల నుంచి తీసుకున్న సొమ్ము తక్షణమే తిరిగి ఇవ్వకపోతే కుటుంబసభ్యులంతా యూనియన్ ఆఫీస్ ముందు నిరాహారదీక్ష చేస్తారన్నారు.

VIVO healthcare
SKILLING INDIA TO SAVE LIVES
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
100% స్కాలర్‌షిప్
మైనార్టీ యువతకు
కోర్సుల వివరాలు :
ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్
డయాలసిస్ టెక్నీషియన్
ఫ్లెబోటొమి టెక్నీషియన్
డెంటల్ అసిస్టెంట్
జనరల్ డ్యూటీ అసిస్టెంట్
Call : 90150 46000
ద్వారకానగర్, విశాఖపట్నం

నష్టం 11 వేల కోట్లు, పరిహారం 2 కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

బ్యాంకు మోయవలసి వస్తోంది. తక్కువ మొత్తానికి బీమా చేయించుకున్న కారణంగా ఈ విధంగా జరిగినట్లు తెలుస్తోంది. అయితే రూ. 11 వేల 300 కోట్ల భారీ మొత్తం బ్యాంకుకు తీవ్ర విఘాతం కలిగిస్తుందిన ఆర్థికవేత్తలు అంచాన వేస్తున్నారు. రిజర్వు బ్యాంకు ఆదేశాల మేరకు పిఎన్‌బి రూ 11 వేల 300 కోట్ల మొత్తాన్ని చెల్లించవలసి వస్తే అది బ్యాంకుకు తీరని నష్టం కలిగిస్తుంది. మిగిలిన ఏ ఇతర ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకుల విషయంలో లేని విధంగా పిఎన్‌బికి ఈ సమస్య కలుగుతోంది. ఇతర బ్యాంకులు సాధారణేతర లావాదేవీలకు సంబంధించి ప్రత్యేక కవరేజ్ ఉండే విధంగా ఇన్సూరెన్స్ ప్యాకేజీలు తీసుకోగా, పిఎన్‌బీ మాత్రం ఆ విధంగా చేయలేదు. దీంతో ఇప్పుడు జరిగిన నష్టం మొత్తాన్ని బ్యాంకు భరించవలసి ఉంటుంది. పిఎన్‌బీ బ్యాంకర్స్ ఇండెమ్నిటీ పాలసీ ప్రీమియం కింద సంవత్సరానికి రూ. 5 కోట్లు చెల్లిస్తోంది. అయితే దీనికి ఇంత గరిష్ఠ మొత్తానికి అనే విధంగా ఉండదు. ఆస్తి నష్ట, అగ్ని ప్రమాదాలు, దొంగతనాలు, మోసాల వల్ల జరిగే నష్టం మొదలైన వాటికి బీమా ఉంటుంది. అయితే పిఎన్‌బీ అంతర్గతంగా జరిగే మోసాలకు సంబంధించిన నష్టాల పరిహారానికి గాను పిఎన్‌బీ రూ. 2 కోట్లకు మాత్రమే ఇన్సూరెన్స్ చేయించుకొంది. ఇటీవల పిఎన్‌బిలో చోటుచేసుకున్న కుంభకోణం ఈ తరహాకు చెందినదే. కాబట్టి ఇప్పుడు పిఎన్‌బీకి రూ. 2 కోట్లు మాత్రమే పరిహారంగా లభిస్తాయని ఇన్సూరెన్స్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.

పీఎన్బీ వెంటే మరో 30 బ్యాంక్‌లు !

(మొదటిపేజీ తరువాయి)

బ్యాంకు, అలహాబాద్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు సహా పలు విదేశీ, స్వదేశీ బ్యాంకులకూ వందల కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని అంచనా వేస్తున్నారు. ఇక ఎవరో ఒకరిద్దరు ఉద్యోగులు రహస్యంగా నీరవ్ మోదీకి దోచిపెట్టినట్టుగా ఈ వ్యవహారం కనిపించడం లేదని కుంభకోణాన్ని విచారించేందుకు రంగంలోకి దిగిన అధికారులు భావిస్తున్నారు. లెటర్ ఆఫ్ అండర్ టేకింగ్ విశ్వసనీయత ఏంటో తెలుసుకోకుండా పలు బ్యాంకులు రుణాలను మంజూరు చేయడంపైనా అనుమానాలు తలెత్తుతున్నాయి. నీరవ్ మోదీ వ్యవహారం 2010 నుంచి సాగుతోందని, 2015లో నరేంద్ర మోదీ కార్యాలయానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, కుంభకోణం గురించి తొలిసారిగా వెల్లడించిన వ్యక్తి ఆరోపిస్తున్నాడు.

ఇక ఇప్పటికే విదేశాలకు పారిపోయిన నీరవ్‌ను అంత సులభంగా ఇండియాకు రప్పించలేమని విజయ్ మాల్యా, లలిత్ మోదీ వ్యవహారాలను చూసిన వారు అంటున్నారు. నీరవ్ భారత పౌరుడే అయినప్పటికీ, ఆయన భార్య అమీకి అమెరికా పౌరసత్వం, సోదరుడు నిషాల్ కు బెల్జియం పౌరసత్వం ఉన్నాయి. వీరిని ఇండియాకు రప్పించడం అంత సులభమేమీ కాదని అంచనా. కష్టపడి సంపాదించుకున్న డబ్బును బ్యాంకుల్లో దాచుకుంటుంటే, వాటినిలా మోసగాళ్లకు ధారాదత్తం చేయడం ఏంటని ప్రజలు బ్యాంకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

భారీగా పతనమవుతున్న గీతాంజలి షేర్లు

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో రూ.11,400కోట్ల కుంభకోణం వ్యవహారం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ కుంభకోణంతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ వజ్రాభరణాల విక్రయాల సంస్థ గీతాంజలి జెమ్స్ షేర్లు స్టాక్‌మార్కెట్లలో భారీగా పతనమవుతున్నాయి. వరుసగా మూడో రోజు భారీ నష్టాల్లో కొనసాగుతున్న సంస్థ షేర్లు.. 52 వారాల కనిష్టానికి పడిపోయాయి. శుక్రవారం మార్కెట్ ఆరంభం నుంచే గీతాంజలి షేర్లు 20శాతం నష్టంతో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో బీఎస్‌ఈలో సంస్థ షేరు ధర 19.94శాతం పడిపోయి రూ.37.55గా కొనసాగుతోంది. అటు ఎన్‌ఎస్‌ఈలోనూ 19.98శాతం నష్టంతో రూ. 37.45 వద్ద ట్రేడ్ అవుతోంది. గీతాంజలి జెమ్స్‌తో పాటు త్రిభువన్‌దాస్ భీమ్‌జీ జవేరీ, తంగమయిల్ జువెల్లరీ, రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ తదితర షేర్లు కూడా నష్టాల్లోనే ఉన్నాయి.

5శాతం నష్టాల్లో పీఎన్‌బీ షేర్లు

అటు పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు కూడా నష్టాలనే పయనిస్తున్నాయి. ఆరంభంలో 2శాతం నష్టంతో మొదలైన పీఎన్‌బీ షేరు ధర అంతకంతకు పడిపోతోంది. మధ్యాహ్నం 12గంటల సమయంలో 5శాతానికి పైగా నష్టాల్లో కొనసాగుతోంది. బీఎస్‌ఈలో షేరు ధర 5.10శాతం నష్టంతో రూ 121.80 వద్ద, ఎన్‌ఎస్‌ఈలో 5.15శాతం నష్టంతో రూ. 121.65 వద్ద ట్రేడ్ అవుతోంది.ః

నిందితులు నలుగురి నుంచి లభించిన సమాచారం ప్రకారం వీరికి ఏయే పౌరసత్వం ఉంది, ఏయే దేశాల పాస్‌పోర్టులు ఉన్నాయి అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నీరజ్ ఎక్కువగా అమెరికాలోనే ఉంటాడని సన్నిహితులు చెబుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి ఇండియాకు రావడం తగ్గిందని తెలుస్తోంది. కాని ఇక్కడి వారితో తరచూ ఫోన్ లో సంభాషణలు చేస్తారని అంటారు. భార్యకి అమెరికా పౌరసత్వం ఉందని, సోదరుడు బెల్జియం నివాసి అని తెలుస్తోంది. నీరజ్‌కు బెల్జియం పాస్ పోర్టు ఉందనే వాదన కూడా బలంగానే ఉంది. ఈ నలుగురూ పిఎన్‌బి కేసు బయటపడుతుందనే సమయాన్ని ముందుగానే గ్రహించి విదేశాలకు వెళ్ళే విధంగా ప్లాన్ చేసుకున్నారని, బ్యాంకు అధికారులే వీరికి ఉప్పందించారని ఆరోపణలు ఉన్నాయి. కేసు నెమ్మదిగా బయటపడడం, సిబిఐకి చేరడం, ఈ లోపుగానే ఆ నలుగురూ దేశం విడిచి వెళ్ళిన వైనాన్ని గమనిస్తే అంతా ప్లాన్ ప్రకారమే జరిగిందని, బ్యాంకు ఉద్యోగుల సహకారంతో నే ఇవన్నీ సాధ్యమని భావిస్తున్నారు.

గీతం... పెనుభూతం

(మొదటిపేజీ తరువాయి)

తల్లి దండ్రుల్ని పోషించుకుంటున్నాడు. అయితే విద్యాభ్యాసనకు ఆర్థిక ఇబ్బందుల్ని అధిగమించేందుకు నిత్యం స్కూలు పిల్లలను ఆటోలో తీసుకెళ్లి తీసుకొస్తూ డబ్బు సంపాదిస్తుంటాడు. ఈ క్రమంలోనే గత నెల 29వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఆటోలో వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో సడన్‌బ్రేక్ వేసి ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు శివ ప్రసాద్‌ను సమీపంలో ఉన్న గీతం ఆస్పత్రిలో చేర్పించారు. రెండు రోజుల పాటు నానా పరీక్షలు చేస్తూ కాలయాపన చేసేశారు. పైగా 23 వేల రూపాయల బిల్లుల్ని కూడా ముక్కుపిండి వసూలు చేశారు. చివరకు అమ్మ చెవికమ్మలు కూడా అమ్మి గీతం ఆసుపత్రికి డబ్బు చెల్లించాడు. ఇది ఈ విద్యార్థి కుటుంబ దయనీయ గాథ. అయితే పిచ్చి వైద్యం చేసిన గీతం వైద్యులు శివ పరిస్థితి విషయమించిందని వేరే ఆస్పత్రికి తీసుకెళ్లిపోవాలని చెబుతూ గత నెల 31వ తేదీన డిస్చార్జి చేశారు. దాంతో శివ బంధువులు అతడిని కేజీహెచ్‌కు సమీపంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించేందుకు ప్రయత్నించగా పరిస్థితి విషయమంగా ఉన్నందున కేజీహెచ్‌లో చేర్పించాలని చెప్పడంతో అతడిని కేజీహెచ్‌లో చేర్పించారు. పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతడి కుడి చేతిని తొలగించాలని చెప్పి, బంధువుల అనుమతితో చెయ్యి తొలగించారు. ఆ తర్వాత బాధిత కుటుంబం కేజీహెచ్‌లో ఆందోళనకు దిగగా అక్కడ ధర్నా చేయడం సమంజసం కాదని వైద్యాధికారులు నచ్చ జెప్పడంతో విరమించుకున్నారు. బాధితుడు శివ, అతడి సహ విద్యార్థులు, బంధువులు గీతం ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. గంటల తరబడి వారు ఆందోళన కొనసాగించినా యాజమాన్యం వైపు నుంచి వీసమెత్తు కూడా స్పందన లేదు. పైగా భారీగా పోలీసు బలగాలను మోహరించి బాధితులను భయభ్రాంతులకు గురి చేశారు.

రిషి ఎలా చనిపోయాడు ?

రిషి మృతికి సంబంధించి అతని తండ్రి భాస్కర్‌కు, గీతం వర్సిటీ యాజమాన్యానికి మధ్య జరిగిన ఫోన్ సంభాషణలు గాని, ఆయన విశాఖకు వచ్చాక నెలకొన్న పరిణామాలు గానీ పూర్తిగా అనుమానాలు రేకెత్తించాయి. రిషికుమార్ గత ఏడాది డిసెంబర్ 6వ తేదీన మృతి చెందగా దాని వెనుక గల కారణాలు ఏమిటనేది ఇప్పటి వరకు పూర్తిగా తెలియడం లేదు. రిషి కుమార్ మరణం తర్వాత కుంగిపోయిన అతని తల్లిదండ్రులు తమకు న్యాయం చేయాలంటూ పోరాటం మొదలు పెట్టారు. యూనివరిసటీ వద్దకు చేరుకున్న వారు గేటు బయట పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. అయితే ఇంత వరకు ఎలాంటి స్పందన లేదు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడి తీరుతామని చెప్పారు. దీనిపై సత్వర విచారణను కోరినా ఇంత వరకు స్పందించలేదు.

రాష్ట్ర విద్యా శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు ప్రాతినిధ్యం వహిస్తున్న విశాఖ నగరంలో జరిగిన ఈ సంఘటనపై ఆయన స్పందించకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆఖరకు దీనిపై విద్యాశాఖ స్పందన కోసం భాస్కర్, తెలంగాణ విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిని కలిసి విన్నవించుకోవాల్సిన పరిస్థితి ఉంది. గంటాతో మాట్లాడతానని శ్రీహరి హామీ ఇచ్చినట్టుగా భాస్కర్ చెబుతున్నారు. ఏమైనప్పటికీ ఈ విషయంలో మంత్రి గంటా తీరును పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

మరీ దారుణం...

ఇంజనీరింగ్ విద్యార్థి రిషి మరణానంతరం, పాలిటెక్నిక్ విద్యార్థి వరప్రసాద్ వైద్యం విషయంలో గీతం యాజమాన్యం అత్యంత దారుణంగా వ్యవహరించింది. న్యాయం కోసం గీతం వర్సిటీ ముందు ఆందోళనకు దిగగా చర్చల పేరుతో రేపు రండి మాట్లాడుకుందాం, యెల్లుండి రండి చర్చించుకుందాం అంటూ కాలయాపన చేశారే తప్ప నేటికీ ఆ సమస్యలకు ఒక పరిష్కారం చూపించి వారి కుటుంబానికి న్యాయం చేయలేదు. ఇలా ఇష్టానుసారం విద్యార్థుల జీవితాలతో ఆటలాడి, తర్వాత కూడా ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్న గీతం యాజమాన్యంపై విమర్శలు ఎగిసి పడుతున్నాయి.

సమగ్ర విచారణ జరిపించాలి

ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



కేజీహెచ్‌లో శివవరప్రసాద్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్

బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమో విద్యార్థి వి.శివ వరప్ర సాద్‌కు వైద్యం చేయడంలో గీతం ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపించాలని శాసన సభ్యుడు పి.విష్ణుకుమార్ రాజు కేజీహెచ్‌లో వైద్యం పొందుతున్న శివ వరప్రసాద్‌ను, ఆయన తల్లిదండ్రులను పరామర్శించి జరిగిన విషయాలను తెలుసుకొని చలించి పోయారు. తిండికి కూడా ఇబ్బంది పడుతున్న ఈ కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం వుందన్నారు. విద్యార్థికి జరిగిన అన్యాయంపై గీతం ఆసుపత్రి యాజమాన్యం ఇప్పటికీ సరైన సమాధానం చెప్పక పోవడం దారుణమని విష్ణుకుమార్ రాజు వ్యాఖ్యానించారు. శివ వరప్రసాద్ గీతం ఆసుపత్రిలో చేరినప్పటి పరిస్థితి ఎలావుంది? గీతం ఆసుపత్రిలో ఏ విధంగా వైద్యం చేశారు ? గీతం ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం ఎంత వరకు వుంది? కేజీహెచ్‌లో శివ వరప్రసాద్ కుడి చెయ్యిని ఎందుకు తీసేయాల్సి వచ్చింది ? అన్ని ప్రశ్నలకు సమాధానం విచారణలో రావాలని విష్ణుకుమార్ రాజు కోరారు.

కావలెను
రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కొరకు తాపి మేస్త్రిలు కావలెను. జీతం : 10,000/-
హ్యాపీ హోమ్స్
Old ITI జం॥, కంచరపాలెం, వైజాగ్ - 17
94408 02456
94408 02452

స్థలం అమ్మకం
అనకాపల్లి స్టేషన్ రోడ్డులో గల మళ్లవీధి దారిలో గల కోటంశెట్టి వారి వీధిలో 84,90 గజాల గల ఇంటి స్థలం అమ్మకానికి కలదు.
99894 58584

హోమ్ లోన్స్
అన్ని రకముల హోమ్ లోన్స్, మార్టిగేజ్ లోన్స్, బిజినెస్ లోన్స్ ఆదాయంతో సంభందం లేకుండా తక్కువ వడ్డీకి అతి తక్కువ సమయంలో ఇప్పించబడును.
96764 78174

పాస్‌పోర్టు పోయినది
GILLKUM APPARAO
S/o.G.Appalaswamy
అను నేను నెం. F4653282 గల నాపాస్‌పోర్టు కశింకోట నుండి అనకాపల్లి వస్తుండగా మార్గమధ్యలో పోయింది. దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియపర్చగలరు.
99494 57626

వెంటనే కావలెను
సిరి లేడీస్ హాస్టల్ నందు పనిచేయుటకు ఈ క్రింది స్టాఫ్ (స్త్రీలు) కావలెను.
- కుక్ (స్త్రీలు)
- అసిస్టెంట్ కుక్ (స్త్రీలు)

జీతంతో పాటు ఉచిత భోజన వసతి సౌకర్యం కలదు.
ద్వారకానగర్, విశాఖ
93934 54556

V.R. కేశ సంరక్షణ
BEFORE | AFTER
బట్టతలపై స్త్రీ/పురుషులకు రెండు గంటల్లో అందంగా పర్మినెంట్‌గా హెయిర్ అమర్చబడును.
పురుషులు: 10,000/-. స్త్రీలు 15000/-
చుండ్రు, ఎయిర్‌ఫాల్ కంట్రోల్ రూ.3500/-,
స్త్రీలకు బ్రెస్ట్ ఇంప్రూమెంట్ 1 సిటింగ్ రూ.2000/-
79814 81941
99854 62126

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
శనివారం 17-2-2018

18 నుంచి ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఈ నెల 16 నుంచి నగరంలో ఎస్ ఎఫ్ఎస్ ఉన్నత పాఠశాలలో జర గాల్సిన ఇన్‌స్పైర్ ఎగ్జిబిషన్ 18వ తేదీకి వాయిదా పడినట్టు డీఈఓ బి.లింగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 18నుంచి మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఎగ్జి బిషన్‌ను రాష్ట్ర మానవ వనరులు శాఖ మంత్రి గంటా శ్రీనివా సరా వు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

బీచ్ కోత నివారణకు

రూ.18.37 కోట్లతో డ్రెడ్జింగ్ పనులు

పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు



ఏయూ, న్యూస్‌లీడర్ : విశాఖ బీచ్ కోత నివారణకు రూ.18.37 కోట్లతో డ్రెడ్జింగ్ పనులు చేపట్టినట్టు విశాఖపట్నం పోర్టు ఛైర్మన్ కృష్ణబాబు తెలిపారు. రాజీవ్ స్మృతి భవన్ వద్ద యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. బీచ్ కోతల్లో విశాఖ తీరం ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉందన్నారు ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ విశాఖ బీచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు ఆదేశించడంతో కోతకు గురవుతున్న బీచ్‌ను సాంకేతికంగా పరిరక్షించే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. తీరంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టాలన్నా కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ (ఎంఓఈఎఫ్) అనుమతి అవసరమని, అలాగే పర్యావరణ ప్రభావ నివేదిక కూడా ఇవ్వాల్సి ఉందన్నారు. విశాఖపట్నం పోర్టులో అవుటర్ హార్బర్‌ను 1975లో నిర్మించినపుడు పూణేకు చెందిన సీడబ్ల్యూపీఆర్ఎస్ డిజైన్ ఇచ్చిందని, అది అదుతమైన ఫలితాలు ఇచ్చిందన్నారు. పోర్టుకు సమీపాన శాండ్ ట్రాపు ఏర్పాటు చేయాలని, అందులో చేరిన ఇసుకతో ఏటా బీచ్ పునరుద్ధరణ పనులు చేపట్టాలని అప్పట్లోనే సూచించిందన్నారు. విశాఖపట్నం పోర్టుకు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో గంగవరం పోర్టు ఏర్పాటు కావడం, ఆ పక్కనే ఎన్టీపీసీ సముద్రంలో కొన్ని నిర్మాణాలు చేపట్టడంతో శాండ్ ట్రాపులోకి వచ్చే ఇసుక తగ్గిపోయిందన్నారు.ఏటా 4.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుక తీరం నుంచి కొట్టుకుపోతుండగా, 3.5 లక్షల క్యూబిక్ మీటర్లే ట్రాపులోకి వచ్చి చేరుతోందన్నారు. ఇసుక నిల్వలు భారీగా తగ్గిపోవడంతో బీచ్ ఎక్కువగా కోతకు గురవుతోందన్నారు. దీన్ని ఎలా నివారించవచ్చనే అంశంపై జాతీయ సముద్ర అధ్యయన సంస్థ (ఎన్ఐఓటీ)తో అధ్యయనం చేయించగా జియో ట్యూబ్స్ వేయాలని, సముద్రంలో 2.5 కి.మీ. పొడవున ప్రత్యేక నిర్మాణం చేపట్టాలని సూచించిందన్నారు. బీచ్ కోత నివారణపై దృష్టి సారించిన సీఎం చంద్రబాబు అంతర్జాతీయ సంస్థల అభిప్రాయం కూడా తీసుకోవాలని సూచించడంతో...ఇలాంటి సమస్యలపై ప్రముఖ సంస్థ డెల్టారెస్ (నెదర్లాండ్) సంస్థ అభిప్రాయం కోరామన్నారు. ఎన్ఐఓటీ నివేదికతో వారు విభేదించారని, శాశ్వత నిర్మాణాలు చేపడితే దీర్ఘకాలంలో ఇప్పటికంటే పది రెట్లు బీచ్ కోతకు గురవుతుందని, ఇటలీ, అమెరికాల్లో ఇలాగే జరిగిందని ఉదహరించారన్నారు. ఈ నేపథ్యంలో ఎన్ఐఓటీ, డెల్టారెస్ రెండు సంస్థల నివేదికలను ప్రభుత్వానికి సమర్పించి వారి సూచన మేరకు తదుపరి చర్యలు చేపడతామన్నారు. డ్రెడ్జింగ్ పనులు ఏటా పోర్టు నిర్వహిస్తుందని, ఈసారి డిసెంబరులోగా వాటిని పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు..

లూలూ వెనక్కి వెళ్లూ..



వినతి పత్రం అందిస్తున్న వైసీపీ నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: నగరంలోని హార్బర్ పార్కు సమీపంలోని కోట్ల విలువైన స్థలాన్ని ప్రయివేటు సంస్థకు ధారాదత్తం చేయడం పట్ల నగరంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన స్వార్థం కోసం లూలూ సంస్థకు ప్రభుత్వ స్థలాన్ని అప్పనంగా అప్పగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. నగరంలోని పలువురు మేధావులు, విద్యావేత్తలు ముఖ్యమంత్రి నిర్ణయాన్ని తప్పుబడుతున్నారు. టెండర్ల ద్వారా చేయవలసిన పనిని ఏకపక్షంగా ఓ విదేశీ సంస్థకు ఎందుకు అప్పజెప్పారని నిలదీస్తున్నారు. ఈ నెల 26 తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ స్థలానికి శంకుస్థాపన చేయనున్నారని, అయితే దీనిని అడ్డుకుంటామని పలు ప్రజా సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని వామపక్ష నేతలు స్పష్టం చేశారు. పలు రాజకీయ పక్షాలు, పౌర హక్కుల సంఘాలు ఈ వ్యవహారంపై అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తున్నాయి. ఈ వ్యవహారంపై నిజాల నిగ్గుతేల్చాలని కోరుతూ త్వరలో వివిధ రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాల నేతలు సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. నగరంలో కన్వెన్షన్‌లు నిర్వహిస్తున్న ఏపీఐఐసీ స్థలంలో లూలూ మాల్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడం ప్రజా ప్రయోజనాలకు పూర్తి విరుద్ధమని వైఎస్ఆర్ సీపీ విశాఖ తూర్పు నియోజక వర్గ సమన్వయకర్త సీహెచ్. వంశీకృష్ణ యాదవ్ అన్నారు. ఏటా కేవలం రూ.6 కోట్ల లీజు వస్తుందన్న సాకుతో వేయి కోట్ల రూపాయిల విలువ చేసే స్థలం ఆ మాల్ యాజమాన్యానికి అప్పగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. అంతే కాకుండా ఈ మాల్ కోసం సీఎంఆర్‌కు చెందిన 3.40 ఎకరాల స్థలాన్ని తీసుకోవడం పూర్తిగా చట్ట విరుద్ధమని ఆయన ధ్వజమెత్తారు. రెండు ప్రైవేట్ సంస్థల ప్రయోజనాల కోసం నగరం నడిబొడ్డున ఉన్న అత్యంత ఖరీదైన 12.62 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రైవేటు పరం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. ఆర్కేబీచ్ లాంటి జన సాంద్రత గల ప్రదేశాలలో కన్వెన్షన్ సెంటర్లు నిర్మించడం భవిష్యత్‌లో సమస్యలకు కారణమౌతుందన్నారు. వైఎస్సార్ సీపీ నేతలు కలెక్టర్, ఆర్డీవోలను కలిసి ఈ మేరకు వినతి పత్రం సమర్పించారు. త్వరలోనే మిగిలా రాజకీయ పక్షాల నేతలు కూడా కలెక్టర్ ఆర్డీవోలను కలిసి లూలుతో జరిగిన ఒప్పందాలను రద్దు చేయాల్సిందిగా కోరుతాయని చెబుతున్నారు. లూలూ సంస్థకి భూమిని అప్పగించిన వ్యవహారం మొత్తంలో పెద్ద స్థాయిలో అవినీతి చోటుచేసుకుందని, దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత కేటాయింపులను నిలిపివేసి మొత్తం వ్యవహారం పై సీబీఐ దర్యాప్తునకు సిఫార్సు చేయాల్సిందిగా కోరారు.

బాల్య వివాహాలు అధిక శాతం అభద్రతా భావంతోనే

మానసిక నిపుణులు డాక్టర్ జగ్గారావు



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ జగ్గారావు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బాల్యవివాహాలు ప్రతీ ఏటా పెరుగుతూ వస్తుండడానికి అభద్రతా భావంగానే భావించాల్సి వస్తోందని నగరానికి చెందిన ప్రముఖ మానసిక శాస్త్రవేత్త నిపుణుడు డాక్టర్ జగ్గారావు అన్నారు. చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం (సీఆర్‌పీఎఫ్) విశాఖ జిల్లా కమిటీ ఆధ్వర్యాన బర్మా క్యాంప్‌లోని జీవీఎంసీ పాఠశాలలో చదువుతున్న పదోతరగతి విద్యార్థినులకు శుక్రవారం 'బాల్యవివాహాలు వద్దు- ఉన్నత చదువే ముందు' పేరిట ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ జగ్గారావు మాట్లాడుతూ గతంలో ఏదో మారుమూల కుగ్రామంలో బాల్య వివాహాలు జరుగుతుండేవని, కాని ప్రస్తుతం స్మార్ట్ నగరంగా రూపాంతరం చెందుతున్న విశాఖ నగరంతో పాటు జిల్లాలోని అన్ని మండలాలల్లో ప్రతీ ఏటా ఈ బాల్యవివాహాలు పెరుగుతూ వస్తుండడం విచారకరమన్నారు. ఈ బాల్య వివాహాల వలన దాదాపు 25 ఏళ్ళకే బాలిక బతుకు బండ బడి పోవడమే కాకుండా లెక్కకు మించి శారీరక వ్యాధులతో సతమతమవ్వడమే కాకుండా కొన్ని సందర్భాల్లో ఆత్మహత్యలకు ప్రేరేపకారణంగా మారుతుందని దీనిని బాలల తల్లిదండ్రులు మదిలో గుర్తుంచుకునేలా, బాల్యవివాహాల చట్టాలు సుప్రీంకోర్టు తీర్పులు, జైలు శిక్షలు వంటివి విద్యార్థుల ద్వారానే వారి తల్లిదండ్రులకు సంపూర్ణంగా తెలిసేటట్లు సీఆర్‌పీఎఫ్ జిల్లా వ్యాప్తంగా ఇటువంటి సదస్సులు ఏర్పాటు చేయడంవల్ల బాల్య వివాహాలు నిరోధించేందుకు దోహదపడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొందు శీతారాం మాట్లాడుతూ తమ ఫోరం ఏదో ఒక వ్యవస్థ మీద కాకుండా అన్ని బాలల సంక్షేమ, హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బాలల పక్షాన పోరాడే ఫోరంగా పేరు సంపాదిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ నాయుడు, ఉపాధ్యాయురాలు శాంతికుమారి, సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి. శకుంతల, జిల్లా అధ్యక్షుడు పి. సత్యకుమార్, ఉపాధ్యక్షుడు టి. హరి, ప్రధాన కార్యదర్శి జి.వి.కుమార్, జోన్-1 అధ్యక్షుడు బి. సురేష్‌కుమార్, సభ్యులు సీహెచ్‌వై నాయుడు, బీఎల్ రెడ్డి పాల్గొన్నారు.

సీఐఐ సదస్సులతో ఒరిగేదేంటి

ప్రజాసంఘాల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ఈఏఎస్ శర్మ

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: కోట్ల రూపాయిల ప్రజా ధనాన్ని వృధా చేసి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రపంచ పెట్టుబడుల సదస్సు వలన ప్రజలకు ఒరిగేదేమిటని ప్రజాసంఘాలనేతలు ప్రశ్నించారు. శుక్రవారం పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వీజేఎఫ్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టియూరాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికే విశాఖ కేంద్రంగా రెండు సీఐఐ సదస్సులు నిర్వహించినా ఒక్క పరిశ్రమ కూడా రాలేదని కనీస ఉద్యోగాలు కూడా ఎవ్వరికీ దక్కలేదని ఆవేదన వ్యక్తంచేశారు. రూ.11.11 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తాయని 881 ఎంవోయూలు జరిగాయని 1.52లక్షల మందికి ఇప్పటికే ఉపాధి కల్పించామని డాంభికాలు పలుకుతున్న ప్రభుత్వం ఈ ఒప్పందాల ప్రకారం ఎంతమంది లబ్ధిపొందారో, ఎన్నికోట్లు పెట్టుబడులు వచ్చాయో, ఎన్ని పరిశ్రమలు స్థాపించబడ్డాయో పూర్తి స్థాయిలో సమగ్ర సమాచారాన్ని ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. బహుళజాతి కంపెనీలకు భూములు కట్టబెట్టి వ్యకిగత ప్రయోజనాలు పొందడానికే ఈసదస్సులని ఎద్దేవా చేశారు. విద్యా,వ్యవసాయం, పర్యాటకం తదితర ఏఒక్క రంగం కూడా అభివృద్ధి చెందలేదన్నారు. వైద&, విద్యరంగాలతో ప్రముఖులంతా అక్షల కోట్ల వ్యాపారాలు చేసుకుంటూ సామాన్యులను దోచుంటున్నారన్నారు. ఈనెల 24 నుంచి మూడు రోజులు విశాఖలో సదస్సు నిర్వహణ నేపథ్యంలో అదే మూడు రోజులు రాష్ట్రస్థాయి ప్రజాసంఘాల నేతలు, మేధావులు, ప్రముఖులందరితో వీజేఎఫ్‌లో సమావేశం నిర్వహించి ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తామన్నారు. 24తేదీనుంచి జరగబోవు కార్యక్రమంలో ఇ.ఎ శర్మ, తాండ్ర.ప్రకాష్, రాజీశర్మ, రఘురాం, భాస్కరరావు వంటి మేధావులు వక్తలుగా వుంటారన్నారు. ఈమీడియాసమావేశంలో ప్రజాసంఘాల నేతలు మల్లేష్, రోహిణీ, వజ్జిపర్తి.శ్రీనివాస్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కులను ప్రతిఒక్కరు కాపాడాలి

ఏఐసీహెచ్ఎల్ఎస్ ప్రతినిధి విజయ్‌కుమార్



మాట్లాడుతున్న విజయకుమార్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ప్రతి పౌరుడు మత స్వేచ్ఛ, సమానత్వం, మతసామరస్యం విలువలను తెలుసుకొని రాజ్యాంగం ప్రసాధించిన హకులను మతాలకు అతీతంగా గౌరవించామే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం అని ఏఐసీహెచ్ఎల్ఎస్ ప్రతినిధి విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక మతం వేరొక మతాన్ని హింసించడం, తోటి మానవులను కొట్టడం, వెలివేయడం వంటివి అనాగరిక సంస్కృతి అని వీటిని ప్రతి మతస్తులు వ్యతిరేకించాలన్నారు. భాయతీయులందరూ ఒక్కటే అని కుల,వర్ణ బేధాలు పోయినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం, మానవ హక్కు కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఆయన కోరారు. ఈ సదస్సులో వివిధ మతాల మతపెద్దలు ఉమర్ అహ్మద్ ఇళైసి (ముస్లిం) ఆంగ్లికన్ మెట్రోపాలిటన్ పట్టపర్రా డాక్టర్ బిన్నీ సరీన్ (బ్రహ్మకుమారీస్) పరంజిత్ సింగ్ చంధోక్ (సిక్కు) ఆర్చ్ బిషప్ ప్రకాష్ మల్లవరపు (కథలిక్) డాక్టర్ ఆంథోనీ రాజు, ఫిలిప్ సి తోచెర్ (క్రిస్టియన్ ఎమ్మెల్యే) మేదావులతో పాటు అడ్వకేట్ అహ్మద్, బిషప్ పాల్‌చ రెవ అద్దేపల్లి రవికుమార్, సుధీర్, బోస్, రాజ్‌బాబు, శ్యామ్యూల్, పాస్టర్ జాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాట్మింటన్‌కు ఎంతో ఆదరణ వుంది

గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఏయూ, న్యూస్‌లీడర్ : ప్రపంచంలో బాట్మింటన్ క్రీడకు ఏంతో ఆదరణ ఉందని గాజువాక శాసనసభ్యులు పల్ల శ్రీనివాసరావు అన్నారు. నేడు ఈ కార్యక్రమాన్నినగర పౌరగ్రంథాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ఈ పోటిలను ఫిబ్రవరి 19 నుండి 25 వరకు జరుగనున్నయన్నారు. 42వ మాస్టర్స్ జాతీయ బాట్మింటన్ ఛాంపియన్ షిప్ 2018 సంవత్సరమునకు గాను లక్ష్య బాట్మింటన్ అకాడమి వారి ఆధ్వర్యంలో విశాఖపట్నంలోని గ్రీన్ సిటి పార్కు జరుగనున్నాయి.ఈ కార్యక్రమంలో భాగంగా గుడివాద అమర్నాథ్ మాట్లాడుతూ క్రికెట్ తర్వాత ఆదరణ పొందిన క్రీడ బాట్మింటన్ అన్నారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 1200 పేర్లు నమోదు చేసుకున్నారన్నారు. మన రాష్ట్రంలో విశాఖనగరానికి బాట్మింటన్ అకాడమి ఏర్పాటుకు స్థలం కేటాయిం చినట్లు తెలిపారు. అకాడమి డైరెక్టర్ వి.వి. కృషా?రావు మాట్లాడుతూ బాట్మింటన్ క్రీడ భారత ప్రజల హృదయాల్లో గూడు కట్టుకుందన్నారు. భవిష్యత్‌లో ఎన్నో విజయాలు సాధించి ప్రపంచంలో భారత్ పేరు నిలబెట్టాలనేది వారి లక్ష్యమన్నారు. బాట్మింటన్ కు ప్రభుత్వం నుండి పూర్తి స్థాయిలో మద్దతు అవసరన్నారు. అనంతరం 42 వ ఛాంఫియన్ షిప్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. బాట్మింటన్ ఛీఫ్ కోచ్ మురళి కృష్ణ మాట్లడుతూ అందమైన స్మార్ట్ సిటి విశాఖ నగరంలో ఈ పోటిలను నిర్వహించడం నగర వాసుల అదృష్టమన్నారు. ఈ పోటిలను క్రిడకారులు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉషాశ్రీ, డా.డి.గోపిచంద్, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

12వ వార్డు బీజేపీ కన్వీనర్‌గా మణికంఠ నియామకం



మణికంఠను పార్టీ కండువతో సత్కరిస్తున్న నాగేంద్ర

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బీజేపీ 12వ వార్డు కన్వీనర్‌గా వివియస్ మణికంఠను నియమిస్తున్నట్లు నగరఅధ్యక్షుడు నాగేంద్ర తెలిపారు. శుక్రవారం 12వ వార్డులో బీజేపీ వార్డు ఇన్‌చార్జ్ సుహాసినీ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాత కమిటీని రద్దుచేసి కొత్తకమిటీ నియామకం చేశారు. మణకంఠ నియామకం పై బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తులం చేశారు. ఈసందర్భంగా మణికంఠ మాట్లాడుతూ క్రమశిక్షణతో పార్టీ ఆదేశాల మేరకు నడుచుకుంటూ పార్టీ అభివృద్ధికి దోహదపడతానన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ప్రకాశ్‌రెడ్డి, బి. నరేంద్రప్రకాశ్, మళ్లా వెంకట్రావు, నగర కార్యదర్శి బి. రవికుమార్, ఓ.బి.సి. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాదేటి కనకారావు, 12వ వార్డు బీజేపీ ఆల్ మోర్చాస్ కమిటీ మెంబర్స్ హాజరయ్యారు.

చంద్రన్న బీమా అందజేత



బీమా అందజేస్తున్న ఏపీడీఓ చిట్టిబాబు

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన స్థానిక జీవీఎంసీ 42 వార్డు గౌరీనగర్‌కు చెందిన తొంపాలి శ్రీను (32)కుటుంబ సభ్యులకి శుక్రవారం 1.95 లక్షల చెక్కు ఉత్తర్వులను ఏ పి డి ఓ చిట్టిబాబు, భీమా మిత్ర సభ్యురాలు భవాని చేతులమీదుగా అందించారు. వ్యవసాయ కార్మికులు, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు, డ్రైవర్లు, రిక్షా పుల్లర్లు, భవన నిర్మాణ కార్మికులు, కష్టజీవులు, అందరికీ ఈ పథకం మేలు చేస్తుందని సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రములో టీడీపీ నగరకార్యదర్శి మందలపు వాసుదేవరావు చౌదరి పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలకు అందరూ కలిసి రావాలి

వైసీపీ నేత మళ్ల విజయప్రసాద్



మాట్లాడుతున్న మళ్ళ విజయకుమార్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: రాష్ట్రప్రయోజనాకోసం పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ కలిసివచ్చి కేంద్రంపై వత్తిడి తేవాలని వైసీపీ నేత మళ్ళ .విజయప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీతమ్మదార కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ శ్రేణులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచెబుతున్న కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. గత నాలుగు బడ్జెట్లనుంచి ఏపీ కి జరుగుతున్న అన్యాయంపై వైసీపీ గొంతుచించుకుని అరుస్తున్నా ఎవ్వరూ పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తుండటంతో టీడీపీ కొత్తనాటకానికి తెరలేపారన్నారు. రాష్ట్రంలో వున్న 27 మంది ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్రం దిగివస్తుందన్నారు. మార్చి 1వతేదీన కలక్టరేట్‌ల వద్ద ధర్నా, 5న డిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమమం చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో తిప్పల.నాగిరెడ్డి, కోలా.గురువులు, సత్తి.రామకృష్ణారెడ్డి, ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గౌరీ నగర్‌లో పాకల తొలగింపు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ వార్డులో జోన్ 4 టౌన్ ప్లానింగ్ అధికారులు పాకలను తొలగించారు. మురికివాడల అభివృద్ధిలో భాగంగా ఈ కోలనీ వాసులు స్వచ్ఛందంగా పక్కా గృహాల కోసం ఈ పాకలను టౌన్‌ప్లాన్ సిబ్బంది తొలగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ అయిన ఏపీ టిట్‌కో వారి టాటా గ్రూప్ సంయుక్త ఆధ్వర్యములో ఈ నిర్మాణాలు జరుగుతాయని ఈ నిర్మాణాలు జరుగుతాయని ఏసీపీ రాజేశ్వరరావు అన్నారు. కాలనీ లో 65 కుటుంబాలు నివాసముంటున్న పేద ప్రజలకు పక్కా ఇళ్లు నిర్మించడానికి ప్రభుత్వం సిద్ధపడింది. ఇందులో భాగంగా ఇక్కడ ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిటికో) సహాయంతో రాష్ట్ర ప్రభుత్వం మురికివాడ వాసులకు ఇళ్లు నిర్మించనున్నామని జీవీఎంసీ జోన్ 4 అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాజేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే ఈ కాలనీ వాసులకు ఖాళీ చేయమని చెప్పామని తెలిపారు. మరో 3 మురికి వాడలనులను ఖాళీ చేయించనున్నామని ఆ ప్రాంతాల్లో నూతన గృహాలను మురికివాడ వాసులకు కట్టించి ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇదంతా జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేస్తున్నామని ఆయన వెల్లడించారు ..మురికివాడ వాసులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిన తర్వాత గృహ నిర్మాణాలు చేపడితే బాగుంటుందని వారంతా అభిప్రాయపడ్డారు. ఈ తొలగింపు ప్రక్రియలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది బిల్డింగ్ ఇనస్పెక్టర్లు దివ్య, లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు .

పంచాంగం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, మాఘమాసం, శుక్లపక్షం

శు.విదియ (మర్నాడు సూ.ఉ.ముందు) తె.4:51 వరకు
శతభిషం ప.11:15 వరకు
వర్జ్యం సా.6:00 నుండి 7:43 వరకు
దు.ము: ఉ. 6-20 నుండి 8-05 వరకు
రా.కా: ప. 9-14 నుండి 10-48 వరకు

మరో కుంభకోణం

ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడటానికి రెండు మార్గాలపై చర్చ సాగుతున్నది. ఒకటి బెయిలవుట్ విధానం- ప్రజాధనంతో బ్యాంకులను ఆదుకోవ దం. రెండవది బెయిలిన్ విధానం- ఖాతాదారుల సొమ్మును కాజేయడం. ఈ రెండు విధానాలు సబబైనవి కాదు. విజయ్ మాల్యాలు, నీరవ్ మోదీల మూలంగా బ్యాంకులు నష్టపోతే, ప్రజల లేదా ఖాతాదారుల సొమ్ముతో గట్టెక్కించడమేమిటి? దేశ చరిత్రలోనే అతి పెద్ద కుంభకోణం వెలుగులోకి రావడంతో మన పబ్లిక్ రంగ బ్యాంకులు ఎంత దురవస్థలో ఉన్నాయో తెలుస్తున్నది. వేల కోట్ల రూపాయలను మింగిన బడాబాబులు ఎంత సాఫీగా దేశం విడిచి వెళ్ళగలరో మరోసారి వెల్లడైంది. పబ్లిక్ రంగ బ్యాంక్ అయిన పంజా బ్ నేషనల్ బ్యాంకు నుంచి వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీ పదకొండున్నర వేల కోట్ల మేర మోసంచేసి దేశం నుంచి చల్లగా జారుకున్నాడు. గతంలో విజయ మాల్యా అనే మద్యం వ్యాపారి బ్యాంకుల ను నిండా ముంచి, కోర్టులలో కేసులు నడుస్తుండగానే, సంచీ సరంజామా సర్దుకొని విమానంలో వెళ్ళిపోయాడు. ఇప్పుడు నీరవ్ మోదీతో పాటు మరో మూడు వజ్రాల వ్యాపార సంస్థలు కూడా మోసం పంజాబ్ నేషనల్ బ్యాంకును మోసం చేశాయని అంటున్నారు. నీరవ్ మోదీ బ్యాంకులను అత్యంత సులభంగా మోసంచేసిన తీరు ఆశ్చ ర్యం కలిగిస్తున్నది. ఒక బ్యాంకు మరో బ్యాంకు శాఖకు అవగాహనా లేఖ (లెటర్స్ ఆఫ్ అండర్ స్టాండింగ్ లేదా ఎల్ఓయూ) ఇవ్వడం సాధారణం. రుణగ్రహీత సొమ్ము చెల్లించకుంటే తాను చెల్లిస్తానని హామీ ఇవ్వడమే ఈ అవగాహనా లేఖ. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఇచ్చిన ఎల్ఓయూ ఆధారంగా విదేశాలలోని రెం డు ఇతర బ్యాంకుల శాఖలు సొమ్ము చెల్లించాయి. అయితే నీరవ్ మోదీ పంజాబ్ నేషనల్ బ్యాం కు ముంబయి బ్రాంచిలోని అధికారులతో లాలూచీ పడి అవగాహనా లేఖలు పొందారు. ఈ లేఖలు అంతర్జాతీయస్థాయిలో బ్యాంకు శాఖల మధ్య సాగే స్విఫ్ట్ నెట్‌వర్క్ ద్వారా వెళ్ళాయి. ఇతర బ్యాంకు శాఖలకు అవగాహనా లేఖలు ఇచ్చినట్టు పంజాబ్ నేషనల్ బ్యాంకు మూల సమాచారంలో నమోదు కాలేదు. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఈ మోసంపై అధికారులకు ఫిర్యాదు చేయడంతోపాటు, సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకున్నట్టు ప్రకటించింది. కానీ పెద్దలకు తెలువకుండా వేల కోట్ల రూపాయల మేర మోసం సాగడం సాధ్యమా? ఫోర్బ్స్ పత్రిక వెల్లడించిన భారతీయ బిలియనీర్ల జాబితాలో నీరవ్ మోదీది 57వ స్థానం! ప్రపం చంలోని పెద్ద దేశాలలో ఈయన వజ్రాల దుకాణాలున్నాయి. ప్రపంచ ప్రముఖ సుందరాంగుల మెడలో వీరి ఆభరణాలు తళుకులీనుతుంటాయి. కుంభకోణం బయటపడటానికి వారంరోజుల ముందు దావోస్‌లో ప్రధాని మోదీ గ్రూప్ ఫొటోలో ఈ పెద్ద మనిషి కూడా ఉన్నాడు. పంజాబ్ నేషనల్ బ్యాంకు ఫిర్యాదు మేరకు, సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి ముందే ఆయన దేశం నుంచి ఉడాయించాడు. ఘనత వహించిన నీరవ్ మోదీ వెళ్ళడానికి వెసులుబాటు కల్పించిన తరువాతే, ఈ కేసు నమోదు తతంగం సాగిందా అనేది చెప్పడం కష్టం. పీఎన్‌బీలో ఇటువంటి బాగోతం సాగ డం ఇది మొదటిసారి కాదు. ఐదేండ్ల కిందట విన్‌సమ్ గ్రూప్ అనే వజ్రాల వ్యాపార సంస్థ స్టాండ్‌బై క్రెడిట్ లెటర్స్‌ను ఉపయోగించి 160 0 కోట్ల రూపాయల మేర పీఎన్‌బీకి టోకరా ఇచ్చింది. దీనిపై సీబీఐ దర్యాప్తు సాగుతూనే ఉంటుంది. విన్‌సమ్ గ్రూప్ యజమానులైన మెహతాలు మళ్ళా భారత్‌లో అడుగుపెట్టలేదు. సేయింట్ కిట్స్‌లో పౌరసత్వం తీసుకొని సింగపూర్, దుబాయిలలో సుఖంగా ఉన్నారు. నీరవ్ మోదీ కూడా దేశాలు తిరుగుతున్నారని, లండన్‌లో స్థిరపడవచ్చునని తెలుస్తున్నది. కంప్యూటర్లు, కేంద్రీయ సమాచార వ్యవస్థలు గల నేటి కాలంలో- ఒక బ్యాంకు శాఖ వేల కోట్ల రూపాయల మేర మరో బ్యాంకు శాఖకు హామీ ఇచ్చి సొమ్ము ఇప్పిస్తే, ఏండ్ల కొద్దీ ఆ విషయం బయటపడకుండా ఉండటమేమిటి? పీఎన్‌బీ శాఖ నుంచి అధికారికంగా లేఖ పోయింది కనుక పోయిన సొమ్ముకు ఈ బ్యాంకు బాధ్యత వహించవలసి వస్తుంది. కానీ మోసపూరిత లావాదేవీ కనుక, విచారణ సాగుతున్నందున, ఇప్పుడు తాము సొమ్ము ఇవ్వలేమనేది పంజాబ్ నేషనల్ బ్యాంకు వైఖరి. అంటే సొమ్ము ఇచ్చిన బ్యాం కులు ఇప్పట్లో వసూలు చేసుకోలేవు. ఈ కుంభకోణం నేపథ్యంలో పబ్లిక్‌రంగ బ్యాంకింగ్ వ్యవస్థ ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందనే అభిప్రాయం వ్యక్త మవుతున్నది. ఏ బ్యాంకులోని ఏయే శాఖలోఎంత మేర గల్లంతయిందో, అది ఎప్పుడు బయటపడుతుందో తెలువదు. వాటి ప్రభావం బ్యాంకింగ్ వ్యవస్థపై ఏ విధంగా ఉంటుందో చెప్పలేని పరిస్థితి. ఇప్పటికే ఈ బ్యాంకుల మొండి బకాయిలు ఏడున్నర లక్షల కోట్ల మేర ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం ఇస్తానన్న తోడ్పాటు రెండున్నర లక్షల కోట్ల మేర ఉంటుంది. ఇట్లా ఒక్కో బ్యాంకులో వేల కోట్ల రూపాయల మేర కుంభకోణాలు సాగితే, ప్రభుత్వం ఇస్తాన న్న తోడ్పాటు ఏ మూలకూ సరిపోదు. ప్రభుత్వరంగ బ్యాంకులను కాపాడటానికి రెండు మార్గాలపై చర్చ సాగుతున్నది. ఒకటి బెయిలవుట్ విధానం- ప్రజాధనంతో బ్యాంకులను ఆదుకోవడం.

నిష్కామ కర్మయోగి శివప్రసాద్



నిష్కామ కర్మయోగి ఆచార్య దెందుకూరి శివ ప్రసాద్ గారు. మానవజన్మ పొందడం దానిని పరి పూర్ణంగా సార్థకత కల్గించుకొనుట కొద్దిమందికి సాధ్యం అవుతుంది. జీవితం మాతృదేశార్చనకు విని యోగించడం త్యాగానికి ప్రతీకగ చెప్పవచ్చును. ఆర్థి స్వావలంబన కలిగిన వారిని మహాత్ములుగా చెప్తుదురు.

ఆచార్య దెందుకూరి శివప్రసాద్‌గారు తమ జీవి తాన్ని చివరి శ్వాస వరకు భారతీయ సనాతన ధర్మ ము కోసం, సమాజసేవ కోసం సమర్పించారు. ఎంతోమంది కార్యకర్తల మనస్సులను జాతీయ భావముల స్ఫూర్తితో నింపి, దేశ సంఘటన యందు భాగస్వాములు గావించారు.

ఆచార్య దెందుకూరి శివప్రసాద్ అక్టోబరు 30వ తేది 1935 సం॥న కీ॥శే॥ దెందుకూరి శ్రీరామకృష్ణ, మధుర మీనాక్షి దంపతులకు గుంటూరు జిల్లా విప్పర్ల గ్రామములో జన్మించారు.

భావనారాయణస్వామి సంస్కృత కళాశాల పొన్నూరు నందు గురుకుల పద్ధతిలో నిష్ణాతులైన సంస్కృతాచార్యుల సన్నిధిలో వ్యాకరణ, అలంకార శాస్త్రములు అధ్యయనము చేశారు.

తమ జీవితములో ప్రధాన విషయంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ ఆశయమును పెట్టుకొని ప్రచారక్‌గా 1950 సం.నందు విశాఖపట్నం వచ్చారు.

సంఘటన మాతృదేశ పాదార్చన అనంతరం కార్యకర్తల నిర్మాణం ముఖ్యోద్దేశముగా సంఘ పెద్దల ఆశయ సిద్ధికి అంకిత భావంతో కృషి చేస్తూనే 1954 సం॥లో సాహిత్యము ప్రధాన అంశముగా సంస్కృతము నందు విద్యాప్రవీణ పరీక్షను ఆంధ్రాయూనివర్శిటీ ద్వారా పూర్తి చేశారు.

అట్లే 1959 లో మెట్రిక్ పరీక్ష, 1961 లో బి.ఏ.వ్యాకరణం ప్రధానాంశముగా సంస్కృత ఎం.ఎ. 1966సం॥ నందు పూర్తి చేశారు.

పరమపూజ్యశ్రీ గురూజీ తత్త్వమును జీర్ణింపజే సుకొని, సంఘ కార్యకర్తగా అనేక బాధ్యతలను నిర్వర్తించారు. సంఘ బాధ్యతలను సంపూర్ణముగ చేస్తూనే 1964 సం॥ నుండి 71 సం॥ వరకు భారత్ ట్యూటోరియల్ కళాశాలలో ఉపాధ్యాయులుగా పనిచేశారు.

1966 సం॥ మే 4వ తేదీన వీరి వివాహము జరిగినది. వీరి ధర్మపత్ని దెందుకూరి వేంకట సుబ్బలక్ష్మి.

1972 వ సం॥లో ఆంధ్రాయూనివర్శిటీ అప్పటి సంస్కృత విభాగాధ్యక్షులు ప్రొఫెసర్ వి.సుబ్బారావు గారి నేతృత్వంలో వ్యాకరణ, పూర్వ మీమాంస, న్యాయ శాస్త్రముల యందు పదము నిష్పత్తి-తత్త్వము అను విషయంపై పి.హెచ్.డి.పట్టాను సాధించారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం సంస్కృత విభాగంలో 1973లో ఉపన్యాసకునిగా ఉద్యోగం పొంది క్రమేణ ఆచార్య పదవి వరకు ఉన్నతి పొందారు. విభాగాధ్య క్షులు, బి.ఓ.ఎస్. ఛైర్మన్‌గా పనిచేశారు. వివిధ వ్రాత పత్రులను విదేశీ గ్రంథాలయాల నుండి రప్పించి సం పాదకత్వం గావించి ప్రకాశం చేశారు. వీరి మార్గ దర్శకత్వంలో ఒక డజను పి.హెచ్.డి. థీసెస్‌లు ఉత్త మంగా నిర్ణయింపబడ్డాయి. వీరివద్ద పి.హెచ్.డి. పొందినవారిలో మహామహోపాధ్యాయులే గాక రాష్ట్రపతి పురస్కార గ్రహీతలూ ఉన్నారు.

అనేక సేవా సంస్థల నిర్మాణం, పాఠశాలలో (వి.వి.కె.)నైతిక విద్య, సంస్కృత భారతి, వనవాసి కళ్యాణ ఆశ్రమం మొదలగు వాటిని అభివృద్ధి పరచి పుష్టి నింపారు. వీటన్నింటికి మార్గదర్శనం చేశారు. కార్యకర్తల మనోభావములను నిర్విరామంగా ఆత్మీ యతా స్ఫూర్తితో నింపిన మహాత్ములు, ప్రప్రథమ ప్రాంత సంఘ సంచాలకులు.

వారి సంభాషణ, ఉపదేశం ఎవ్వరికీ కష్టము కల్గించేదిగా కాక మధుర గంభీర భావాలతో సుసం పన్న భాషాయుతమై సాగేది. ఆత్మీయతతో పలకరింపు అందరికి ఆనందం కల్గించేది.

మిత్రమా! బాగున్నావా! అని అనగానే అందరకు ఆనందం కల్గి, కృతజ్ఞతతో నిండి హృదయం ఉప్పొం గేది. వారి పలకరింపుకై చకోర పక్షులు చంద్రుని కొరకు నిరీక్షించినట్లు కార్యకర్తలు ఎదురు చూస్తూండ ేవారు. ఉత్తమ కార్యకర్తగా, నిష్కామకర్మయోగిగా, కామక్రోధాది అరిషడ్వర్గములను నిగ్రహించుకొనిన వ్యక్తిగా, నిరహంకార స్వభావముతో అందరి హృదయ మనన్ననలను పెంపొందించుకున్నారు.

1975లో దేశంలో అత్యధిక పరిస్థితి విధింప బడగ, కార్యకర్తలు విరివిగ దేశ రక్షణ, ధర్మస్థాపన విషయంలో బంధింప బడ్డారు. వీరికి స్ఫూర్తిని కల్గించి, తను కూడా దాని యందు జైలు కష్టాలు అనుభ వించారు. 1977లో విజయవంతంగా ఉద్యమ పూర్తి చేసి దేశ ధర్మరక్షణ కొరకు కృషి చేశారు.

1995 అక్టోబర్ నుండి విశ్రాంత ఆచార్యునిగా వీరు విభాగ విద్యార్థులకు ఉచితంగా వ్యాకరణం అధ్యా పన గావించారు. ప్రాక్ పశ్చిమ తత్త్వములు, వ్యాకరణ శాస్త్ర వైదుష్యం వీరి ప్రత్యేకతలు.

గృహస్థాశ్రమ నిర్వహణలో నిరుపమాన సామర్థ్యంతో మాతా పితరుల సేవ చేస్తూ, దేశ ధర్మ నిర్వహణ చేశారు. వీరి శ్రీమతి సంగీతమందు ప్రావీ ణ్యం కలిగి, పిల్లల అభివృద్ధిని పరిరక్షిస్తూ, భర్త కష్ట, సుఖములందు వారిని అనుసరిస్తూ జీవితము గడు పుతున్న మహాసాధ్వి.

వీరికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో ఉన్నత స్థాయి పొందిన కుమారులు స్వతంత్రంగ ప్రముఖ ప్రాజెక్టులు నిర్వ హిస్తూ భాగ్యనగర వాసులుగ ఉన్నారు. సంగీత శాస్త్ర మందు విశేష కృషి చేసి వివికె జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, సంగీత శాస్త్రంలో పి.హెచ్.డి.పట్టా పొం దిన ఉత్తమ విద్వాంసురాలు ఒక అమ్మాయి. రెండవ కుమార్తె అదే రీతిలో సంగీతము ప్రధానాంశముగా ఎం.ఎ.చేసి, అమెరికా యందు కృషి చేస్తున్నారు.

అందరూ వివాహితులు, సంతానవంతులు, అర్షధర్మ మందు అనురక్తులు.

వీరి ఆధ్వర్యంలో సీతారామకళ్యాణము, సీతా రామ పట్టాభిషేకము లోకశాంతి కొరకు అద్భుతముగా నిర్వహించారు. అదేవిధముగా లలితాదేవి పూజ. అభి షేకము నిర్వహించారు. మానవీయ శ్రీ శివప్ర సాద్‌గారు పరిపూర్ణత్వం కల్గిన మహనీయులు, భగ వద్గీత యందు వచనం వారి విషయంలో సార్థకతను, ఆదర్శంగా చెప్పవచ్చును.

యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేత రోజః:
స యత్ ప్రమాణం కురుతే లోకస్తదను వర్తతే !

ఉత్తమ శాస్త్ర పండితునిగా, శోధకార్యనిర్వహణ సమర్థుడుగా, విద్యార్థుల హృదయమందు సంశయ నివృత్తిని కల్గించు ఆచార్యశ్రేష్ఠునిగా, గృహస్థ ధర్మ మందు నిరుపమాన వ్యక్తిగ, మాతృదేశ పాదార్చన యందు త్యాగనిరతతితో పరిపూర్ణునిగా అందరి హృద యములందు ఆత్మీయతను సంతరించుకొని సహస్ర చంద్రదర్శన కాలాన్ని అధిగమించి, నిష్కామ కర్మయో గిగ, జీవితాన్ని నిత్యతృప్తులుగ, స్మిత పూర్వభాషిగ గడిపిన మాన్యులు శివప్రసాద్ కృతకృత్యులు, ధన్యజీవులు.

వారు తేది. 6-2-2018 స్వర్గస్థులైనారు.

వారు బ్రహ్మానంద స్థితి నొందునట్లు పరమేశ్వ రుడు అనుగ్రహించునందులకు ప్రార్థించుచున్నాము.

-కె.భవానీ శంకరుడు
ఆర్.ఎస్.ఎస్.కార్యకర్త

ఆర్.ఎస్.ఎస్.ఆయన ఊపిరి



పూజ్యశ్రీ డాక్టర్జీ, గురూజీలను ఆదర్శంగా తీసుకొని సంఘంతో మమేకమై తానే సంఘమై, బాల్యంనుండి స్వయం సేవకుడైన నాటి నుండి చివరి కొన ఊపిరున్నంతవరకూ సంఘ కార్యమే జీవన వ్రతంగా శాఖా కార్యక్రమంలో తనను తానుగా సమర్పించుకొని ఎందరో కార్యకర్తలుగా తీర్చిదిద్దితూ మనందరికి ఎప్పుడూ ముందుండి నడుస్తూ నడిపించిన ఆదర్శమూర్తిగా, కార్యకర్త అనే పదానికి నమూనాగా నిలిచి వేలాది కార్యకర్తల్లో తానొకరుగా తనను తాను మలుచుకున్న మహా వ్యక్తి మా.నీ.శ్రీ శివప్రసాద్‌గారు. హిందూ సంఘటనలో సంఘం చూపిన మార్గంలో వ్యక్తి నిర్మాణంతో వ్యవస్థలో అంతర్భాగమై సంఘానికి అంటే శాఖాకార్యక్రమంలో సంపూర్ణంగా తనమునకలై, నిరంతర పర్యటనలో ఎందరినో కలిసి సంఘానికి సన్నిహితం చేయడమే తనపనిగా అలుపెరగని, ఆగిపోని ఆరని జ్యోతిలా కరిగిపోతూ కరదీపికగా మిగిలిన మహాత్ముడైన మా.నీ.శ్రీ శివప్రసాద్‌గారు సంఘ చిరునామాలో చిరస్మరణీయుడు! ఎంత చెప్పుకున్నా, ఎంత వ్రాసినా ఒకటే మాట నడిచే సంఘం నడిపించిన శాఖ! అనారోగ్యం అంథత్వం వరకూ దారితీసినా ఆదర్శంతో దారి చూపిన దేవతామూర్తి!

అత్యవసర పరిస్థితికి ముందు, తరువాత మా ఇంట్లో వరుసగా మా కుటుంబసభ్యులు కొన్ని మాసాల్లో అరుగురు అనారోగ్యంతో కాలం చేసినప్పుడు, మా ఇంటికి నిరంతరం వస్తూ ఓదరుస్తూ, మార్గదర్శనం చేస్తూ విశాఖపట్నంలో ఉద్యోగం ఏర్పర్చి, ఉన్నత విద్యకి ప్రోత్సాహాన్నిచ్చారు. నా సంఘ ప్రయాణంలోనే కాకుండా, విద్యాభ్యాసంలో, ఉద్యోగంలో, వివాహంలో అన్నింటా కుటుంబపెద్దగా, నాలాంటి అనేకమందికి అండగా, మార్గదర్శకుడుగా, నిలిచిన అరుదైన సంఘకర్త! ఏ సత్కారాలు, సన్మానాలు దరిచేరనివ్వలేదు. మాట్లాడినప్పుడు సరళత్వం, సున్నితత్వం ప్రస్ఫుటించేవి. సంఘ ఆదర్శానికి వ్యతిరేకం గాని, సంఘపెద్దల పట్ల చులకనగా ఎవరు మాట్లాడినా, ఆగ్రహం ఆవేశం, కాఠిణ్యం తీవ్రతతో తన్నుకొని బయటకొచ్చేవి. కంఠకాకీర్ణ మార్గంలో నడిచిన జీవితం ఆయనది. సంస్కృతంలో అపారమైన పాండిత్యమున్నా, ఎన్నో పరిశోధనలు చేసి, విద్యార్థులకు మార్గ దర్శనం చేసినా, ఆయనలో సంఘమే ప్రకటితమయ్యేది! ప్రకాశవంతంగా వికసించేంది.

యావత్ జీవితంలో సంఘం నుండి ఎన్నడూ దూరం కాలేదు. ఎన్నో ఒడుదుడుకులు చేదు అనుభవాలు పొందినా, గరళ కంఠడిలా నిశ్చలంగా నిలబడ్డారే తప్ప తనలోని ఆక్రోశాన్ని వెడజల్లలేదు.


స్పర్శలో, స్పృహలో, స్ఫురణలో, స్మరణలో, మననంలో, ధ్యానంలో ధ్యాసలో, శ్వాసలో, విశ్వాసంలో, అణువణువూ, క్షణక్షణం ఆయనలో సంఘమే! ఆయనే నిష్కామయోగిలా జీవితాన్ని అంకితం చేసిన కర్మయోగి! జ్ఞానయోగి! భక్తి యోగి! ఆయన నుండి కనిపించేది వినిపించేదీ పూజ్య హెడ్గేవారి భగవద్గీత! భారతమాతే ! అగ్నిపునీత సీతే!

సంఘంలోని ప్రతి స్వయం సేవకు హృదయకుసుమాంజలి అర్పిస్తూ ఆయన మార్గంలో ఆయన స్ఫూర్తిలో జీవిస్తూ, సంఘ సిద్ధాంతమార్గంలో అడుగులేస్తూ, సంఘకార్యంలో నిమగ్నులవుతూ పునీతులు కాగలరని ఆశిద్దాం! అనుసరిద్దాం! అదే ఆయన సందేశం! అదే సంగీతం!.

ఒక సంఘ కార్యకర్త

-యర్రంశెట్టి సత్యారావు
రాష్ట్ర అధ్యక్షుడు, సమాలోచన, ఆ.ప్ర.

బుద్ధుడు సందేశాలు



శ్రద్ధాభక్తితో కూడిన పనే శ్రేయస్కరం

పరిపూర్ణుడైన భగవంతుడే మనల్ని సృష్టిం చాడని కొం దరు చెబుతారు. పరిపూర్ణమైనదేదీ కారణం కాజాలదు. మన చుట్టూవున్న వాట న్నింటికి కారణం ఉంది. మొక్క విత్తనం నుంచి వస్తున్నది. పరిపూర్ణ దైవం అన్ని రకాల ద్రవ్యా లకు కారణమెలా అవుతుంది? దైవం అన్నిటా వ్యాపించి ఉంటే, సృష్టికి దైవం నిర్మాత కాజాలదు. అలాగే సృష్టికర్త అంటూ ఎవరూ లేరనే వాదనను అంగీకరిస్తే మన భాగ్యం ఇప్పుడున్నట్లే ఉంటుంది. దానికేమీ కారణం లేదు. అని భావిస్తే మన జీవితాల్ని చక్కదిద్దు కొనడం వలన ప్రయోజనం ఏముంటుంది. ఒక లక్ష్యం కోసం తగిన మార్గాన్ని ఎంచు కోవడమెం దుకు? అందువలన వ్యక్తమైన సృష్టికంతటికి కారణం లేకుండా ఉండదని మనం చెబుతాం. అయితే ఒక్క విషయం గుర్తించాలి. ఈశ్వరుడు కాని, సృష్టికర్త గాని, అహంకారం గాని, కారణ రహితమైన యాదృ చ్ఛిక సంఘటన గాని సృష్టికి మూలం కాదు. కార్యకారణ న్యాయాన్ని అనుసరించి మన కర్మలే మంచీ చెడూ ఫలితాలను ఇస్తాయి. కబట్టి ఈశ్వరుని పూజించడం, ప్రార్థిం చడం మొదలైనవన్నీ వదిలేద్దాం. వృధా ఊహా గానాలు మానివేద్దాం. అహంకారాన్ని వర్జించి, స్వార్థపరత్వాన్ని నిర్మూలించి మంచి పనులు చేద్దాం. మంచి పనులకు ఫలితంగా మనకు మంచి జరుగుతుంది. కార్యకరాణ న్యాయం ప్రకారం సృష్టిలో అన్నీ జరుగుతాయి. చేసిన పనినిబట్టి లభించే ఫలితం ఉంటుంది.

బుద్ధుని ఉపదేశం విని అనాథ పిండకుడు ఇలా అన్నాడు. స్వామీ! నీవు బుద్ధుడవు, పూజ్యుడవు, తథాగతుడవని నేను గ్రహిం చాను. నా మనస్సు విప్పి నీకన్నీ చెప్పాలని ఉంది. నా మాటలు విన్నాక నేనుం చేయాలో నా హితం కోరి చెప్పండి. నా జీవితంలో చేతుల నిండి పని ఉంది. అలా పనిచేసి సంపదలు గడించాను. అందువలన అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి. అయినప్ప టికీ నా పని అంటే నాకు ఇష్టమే. శ్రద్ధాస క్తులతో మనస్ఫూర్తిగా పనిచేస్తాను. అనేకులకు నేను జీవనోపాధి కల్పిస్తున్నాను. వారందరూ నా వ్యాపార విజయంపై ఆధారపడి ఉన్నారు. ఇప్పుడు మీ శిష్యులు సన్యాస జీవితంలోని ఆనందాన్ని పొగడడం విన్నాను. ప్రపచంలోని అశాంతిని ఖండించడం చూశాను. ఈ మహాత్ముడు తన రాజ్యాన్ని వారసత్వాన్ని పరిత్యజించి, ధర్మపథాన్ని స్థాపించాడు.

చరిత్రలో ఫిబ్రవరి 17



1963 : అమెరికన్ బాస్కెట్ బాల్ క్రీడాకారుడు మైఖేల్ జెఫ్రీ జోర్డాన్ జననం.

1981 : అమెరికాకు చెందిన ప్రసార మాధ్యమాల ప్రముఖురాలు, మోడల్, గాయని, రచయిత్రి, ఫ్యాషన్ డిజైనర్ మరియు నటి ప్యారిస్ హిల్టన్ జననం.

1984 : భారతీయ సినిమా నటీమణి సదా జననం.

1986 : ప్రసిద్ధ తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి మరణం (జ.1895).

1987 : ప్రముఖ రాజకీయ కార్టూనిస్టు అసీం త్రివేదీ జననం.

2000 : మైక్రోసాఫ్ట్ సంస్థ విండోస్-2000 (కంప్యూ టర్ ఆపరేటింగ్ సాఫ్ట్‌వేర్) ను విడుదల చేసింది

1954 : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖరరావు జననం. కల్వకుంట్ల చంద్ర శేఖర రావు (జ: 17 ఫిబ్రవరి, 1954) భారతదేశం లోని నూతనంగా యేర్పడిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి. ఈయన కె.సి.ఆర్ గా సుపరిచి తులు. తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షుడైన చంద్రశేఖ రరావు 15వ లోక్‌సభలో ఆంధ్రప్రదేశ్ లోని కరీంనగర్ లోకసభ నియోజకవర్గంకు ప్రాతినిధ్యం వహించాడు. 2004 నుండి 2006 వరకు కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాడు. 15వ లోక్‌సభలో మహబూబ్ నగర్ నియోజకవర్గం నుండి విజయం సాధించాడు. ఇతడు మొదట తెలుగుదేశం పార్టీలో సభ్యుడు. తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక రాష్ట్రం సాధన ధ్యేయంగా ఆ పార్టీ నుండి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని స్థాపించాడు. 2004 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెసుతో కలిసి పోటీచేసి 5 లోక్‌సభ స్థానాలను దక్కించుకున్నాడు. అయితే తరువాతి కాలంలో యు.పి.ఎ నుండి వైదొలగాడు. ఇతడు ఎం.ఏ (సాహిత్యం) ఉస్మానియా విశ్వవిద్యాల యం నుండి పూర్తిచేశాడు.

కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్రంలోని మెదక్ జిల్లా లోని చింతమడక గ్రామంలో 17 ఫిబ్రవరి, 1954 న రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు జన్మిం చారు. ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఎం.ఎ (తెలుగు సాహిత్యం) పూర్తి చేశారు.

ఆయన ఏప్రిల్ 23 1969 న శ్రీమతి శోభను వివాహమాడారు. వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె. ఆయన కుమారుడు కల్వకుంట్ల తారక రామారావు, కుమార్తె. కల్వకుంట్ల కవితలు కూడా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్నారు.

దిన ఫలాలు

శనివారం -17-2-2018

మేషం: అనుకోని ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఏర్ప డిన విభేదాలను పరిష్కరించుకుంటారు అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు. చికాకులు తొలగుతాయి.

వృషభం: పనులు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచ యాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలను కొనుగోలు చేస్తారు. పరపతి పెరుగుతుంది.

మిథునం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలను సకాలంలో పూర్తిచేస్తారు. జీవితభాగస్వామి నుంచి ఆస్తిలాభం పొందుతారు. ఉద్యోగులకు కొత్త హోదాలు,

కర్కాటకం: శ్రమకు తగిన ఫలితం కష్టమే. చేపట్టిన పను లలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. గృహనిర్మాణ ఆలోచనలో తొందరపాటు తగదు. బాధ్యతలు పెరుగుతాయి.

సింహం: చేపట్టిన పనులలో ఎదురైన ఆటంకాలు తొలగిపో తాయి. ఇంటాబయటా ప్రోత్సాహకరంగా ఉంటుంది. అను కోని అవకాశాలు లభిస్తాయి. తొందరపాటు తగదు.

కన్య: కొత్త వ్యక్తులు పరిచయమవుతారు. నూతన కార్యక్రమా లకు శ్రీకారం చుడతారు. ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుంచి కీలక సమాచారం అందుతుంది.

తుల: కుటుంబంతో ఏర్పడిన వివాదాలు, చికాకులు తొలగి పోతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా అవస రాలకు డబ్బు అందుతుంది. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

వృశ్చికం: పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందుతారు.

ధనస్సు: కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి. చేపట్టిన పనులు నిదానంగా సాగుతాయి. ఆరోగ్యం, వాహ నాలు నడిపే విషయాలలో జాగ్రత్త అవసరం.

మకరం: ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. దూరప్రాంతాల నుంచి అందిన ఓ వార్త ఆనందం కలగి స్తుంది. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

కుంభం: ఆస్తి వివాదాలు పరిష్కారమవడంతో కొత్త ఒప్పం దాలు కుదురుతాయి. వాహనాలు, గృహాలు కొనుగోలు చేయా లనే కోరిక నెరవేరుతుంది. సన్నిహితుల నుంచి కీలక సమాచారం

మీనం: రుణవిముక్తి కలగడంతో ఊరట చెందుతారు. గృహ నిర్మాణ ఆలోచనలు అనుకూలిస్తాయి. ముఖ్యమైన వ్యవహారా లను సకాలంలో పూర్తిచేస్తారు.లాభాలు పొందుతారు.

శ్రీవేంకటేశ్వర వైభవము

ఇత్యుక్తప్రకారము అంజలిబంధుము లను చేయుచూ, నమో వాకములను చేయు చూ అవాఙ్మానసగోచ రమగు నానందము ననుభవించుచున్నారు. అని శాస్త్రములు చెప్పుచున్నవి. అటులనే ఇచ్చట వేంకటా ద్రియందు (తిరుమలయందు) శ్రీ స్వామి వారి దర్శనము చేయువారలు తృప్తితీం ేకయు, మైమరచియు పునఃపునః దర్శన కాంక్ష లిగురెత్త తిరిగి తిరిగి దర్శించుచూ అంజలి బంధములను చేయుచూ, నమో వాకములను చేయుచూ నిత్యానంద సరూ పమగు నానం దము ననుభవించు చున్నారు. శ్రియఃపతి ఐరమ్మదీ యము, అశ్వత్థము, హిరణ్మయభవ నము, అపరాజిత పురము మొదలగు పరమానందస్థానము లతో ప్రకాశించు శ్రీ వైకుంఠమును వదలి పరమానురాగముచే తత్సమానస్థాన ము లచేత ప్రకాశించు నీ వేంకటాద్రి యందు వేంచేసియుండుట వలన దీనిని (తిరుమ లను) అధ్యాత్మవేత్తలగు మహాపు రుషులు కలియుగవైకుంఠ మనుచున్నారు. శ్రీ స్వామివారి ఆసేచనక (తృప్తితీరని) దర్శన సంజనితానందసాగర మగ్నులై మైమరచిన వారలను తాత్కాలికముక్తులు అనుచున్నారు.

ఇటుల లీలావిభూతియందు సంసారబద్ధుల గు జీవన మూహముల నుద్ధరింప సర్వే శ్వరుడగు శ్రీమన్నారాయణుడు శ్రీవైకుం ఠము నుండి శ్రీ వేంకటాద్రికి శ్రీ వేంక టేశ్వరస్వామి వారుగా వేంచేసిన విషయ

అన్నిమతాలకు హిందూమతమే ఆదర్శం



మును బ్రహ్మాదిదేవతలు క్రమముగా తెలుసుకొనగలిగిరి. పిమ్మట వారలు శ్రీ వేంకటాద్రికివచ్చి పుణ్యతీర్థముల స్నానమాచ రించి శ్రీ స్వామివారిని దర్శిం చి ఆరాధనములను చేసి తీర్థ ప్రసాదములను స్వీకరించి ప్రభు మర్యాదలతో శ్రీస్వామి వారికి ఉత్సవము లను జరిపించి భక్తజన సమూహమునకు నటులనే పరమకాంక్ష నుదయింపజేసిరి.

తరువాత సర్వదేశవాసులగు భక్త జనసమూ హములు తిరుమల యాత్రను పరమపావ నముగా భావించి యాత్రేచ్ఛకలవారలై శ్రీ స్వామివారి దర్శనమునకు పాదచారులై గోవిందనామ భజనములతో వచ్చెడు వారు. శ్రీస్వామి పుష్కరిణీ, ఆకాశగంగ, పాపవి నాశనము, పాండవ తీర్థము మొదలగు శ్రీ స్వామివారి పుణ్యతీర్థముల స్నానమా చరించి విధ్యుక్త ధర్మముల ననుష్ఠిం చెడివారు. పరమ శ్రద్ధాభక్తి విశ్వాసములతో విధేయులై శ్రీవారి ఆలయమున కువచ్చి ఆనందనిలయ విమాన ప్రదక్షిణ మాచరించి ప్రార్థనలను, కానుకలను చెల్లించెడువారు. శ్రీ స్వామివారి సన్నిధానమునకు వెళ్లి శ్రీవారిని దర్శించి తీర్థమును, ప్రసాదమును స్వీకరించెడువారు. ఇంతియేకాక శ్రీవారికి ఆరాధనములను చేయించియు, ఉత్సవము లను చేయించి యు, అర్జితములనిచ్చి తత్ఫలితములను గైకొనియు, ధన్యులై స్వస్థానములకు వెళ్ళుచుండెడు వారు. ఇదియే ఇప్పటికిని ఆచారముగా జరుగుచున్నది. భారతదేశమునందు హిందూ మతములో అందరు ఆస్తికులైనను, భాషభేదముల చేతను, పూర్వజన్మ సంస్కార విశేష ముల చేతను, బహువిధ ములగు శైవశాక్తేయాది మతముల యందు శ్రద్ధకలవారలై యుం డుట తప్పలేదు. తత్తన్మత ప్రవక్తలు బహుళ ప్రచారము చేసి అంతయు తమ మతముగా చేయుచూచినను జరుగలేదు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
శనివారం 17-2-2018

17న షిరిడీసాయిబాబా ఆలయ వార్షికోత్సవం

కొయ్యూరు, న్యూస్‌లీడర్: మండలంలోని సింగవరం గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీషిరిడీసాయిబాబా ఆలయ 13వ వార్షికోత్సవం ఈ నెల 17న శనివారం నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు జలుమూరు నాగేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, కె.కళ్యాణ్ తెలిపారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా కుంభాభిషేకం, సాయి వ్రతాలు, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, సాయంత్రం కోలాటాలు, భజన పోటీలు నిర్వహిస్తున్నామని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కమిటీ కోరింది.


తొమ్మిదవ వేతన ఒప్పందంపై యాజమాన్యంతో చర్చలు జరపాలి

ఏఐఎఫ్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి కిషోర్‌బాబు

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: జిల్లా క్వారీ క్రషర్స్ యజమానులను పిలిపించి తొమ్మిదవ వేతన ఒప్పందానికి చర్చలు జరపాలని కోరుతూ విశాఖజిల్లా క్వారీ క్రషర్స్ కార్మికసంఘం శుక్రవారం ఆర్డీవో కార్యాలయం ముందు దీక్షలకు దిగారు.ఈ సందర్భంగా ఏఐఎఫ్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి కిషోర్‌బాబు మాట్లాడుతూ క్వారీ క్రషర్స్‌లో పనిచేస్తున్న సబ్ కాంట్రాక్టర్ (రాయి కొట్టే కార్మికులు) , హెల్పర్స్, లోడింగ్, ఫీడింగ్ లేబర్‌కు గతం నుంచి ఇస్తున్న రేట్లపై 50శాతం పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్రషర్స్‌లో పనిచేస్తున్న డిల్లర్స్‌కు అడుగుకి గతం నుంచి ఇస్తున్న ధరలపై నాలుగు రూపాయలు పెంచి ఇవ్వాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికునికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి అంత్యక్రియల నిమిత్తం లక్ష రూపాయలు చెల్లించాలన్నారు. ప్రమాదాలకు గురైన కార్మికులకు ఆస్పత్రి ఖర్చు యాజమాన్యం భరిస్తూ కుటుంబభత్యం నిమిత్తం వారానికి రెండు వేలు చెల్లించాలన్నారు. అదేవిధంగ తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శనివాడ చిలుకు, దాడి జగ్గారావు, శానాపతి సూరిబాబు, గడి సూర్యారావు, యు. పెంటారావు, కె.అప్పలరాజు, సీహెచ్.నూకరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కిషోర్‌బాబు

ప్రమాదకరంగా మలుపులు


చినపాచిల సామిల్లు వద్ద ప్రమాదకరంగా మలుపు

రావికమతం, న్యూస్‌లీడర్: రావికమతం- కింతలి రోడ్డు దారి పొడవునా మలుపులతో ప్రమాదకరంగా మారింది. ఆర్అండ్‌బి శాఖ పరిధిలోని ఈ రహదారిపై రెండు మండలాల పరిధిలోని 20కి పైగా గ్రామాల వారు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయి. ఈ మార్గంలో ఆర్టీసి బస్సు సదుపాయం లేకపోవడంతో ఈ ప్రాంత ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఆటోలపై ఆధారపడుతున్నారు. సుమారు 30కి పైగా ఆటోలు తిరుగుతుంటాయి. మండలానికి సంబంధించి కవగుంట, బుడ్డిబంద, కెబిపి. అగ్రహారం, యర్రబంద, మత్స్యపురం, కొమిర, చినపాచిల, గుమ్మళ్లపాడు, పెదపాచిల, కొట్నాబిల్లి, కె.గడబపాలెం, పాత కొట్నాబిల్లి తదితర గ్రామాల వారు మండల కేంద్రం రావికమతం సహా ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. రావికమతం నుంచి కింతలి వరకు గల 10కిలో మీటర్ల మేర రోడ్డులో కిలో మీటరుకు ఒకటి చొప్పున 16కి పైగా మలుపులు ఉన్నాయి. పలు చోట్ల యూ ఆకారంలో అతి ప్రమాదకర స్థాయిలో మలుపులు ఉన్నాయి. ఈ మలుపులు వద్ద ఎదురుగా వస్తున్న వాహనం దగ్గరగా వచ్చే వరకు కనిపించలేని పరిస్థితి. మలుపుల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉన్నా ఆర్అండ్‌బి అధికారులు ఆ విషయమై పట్టించుకోలేదు. అలాగే రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ సైతం చేపట్టలేదు. వీటి వలన కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు


పోరమ్మ చెరువు సమీపంలో ప్రమాదకరంగా మలుపు

18న గౌరీ గ్రంథాలయంలో అవగాహన సదస్సు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఈ నెల 18న జరగనున్న రైల్వే ఉద్యోగ పరీక్ష అవగాహన సదస్సులో దళిత విద్యార్థులు పాల్గొవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు కట్టుమూరి మంగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగం కోసం పరీక్షలు రాసే దళిత విద్యార్థులు సదస్సుకు హాజరై తగిన సమాచారం తెలుసుకొని పోటీ పరీక్షల ప్రశ్నపత్రం పొందాలన్నారు. ఈ ఉచిత అవగాహన సదస్సును దళిత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బుచ్చెయ్యపేటలో పల్లెనిద్ర



బుచ్చెయ్యపేట పల్లెనిద్రలో

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్: మండల కేంద్రం బుచ్చెయ్యపేటలో గురువారం రాత్రి అధికారులు పల్లె నిద్ర చేశారు.గ్రామంలో అధికారులు పర్యటించి ప్రజల సమస్యలు గుర్తించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి కేశవ పాండా మాట్లాడారు. ఓడిఎఫ్‌లో లక్ష్యసాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.ఈనెల 25 నాటికి మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. కాగా సమావేశంలో సర్పంచ్ సుంకర గాంధీ మాట్లాడుతూ జన్మభూమి కమిటీల పెత్తనంపై ప్రస్తావించగా స్థానిక తేదేపా నాయకుడు సుంకర సూరిబాబు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీలు వేయ లేదా అని ప్రశ్నించారు. పంచాయితీకిచ్చిన ఉపాధి నిధులను గత ఏదాది సకాలంలో వినియోగించుకోక పోవడం వలనే వెనక్కి వెళ్లిపోయా యని గుర్తు చేశారు. ఈ సమస్యల ప్రస్తావనక ఇది వేదిక కాదని సూచించారు. ఈ సమావేశంలో ఓడీఎఫ్ ప్రత్యేకాధికారి అప్పలస్వామి, ఎంపీడీఓ కొండలరావు, డీటీ రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ అమ్మవారి జాతర


పరుచూరి భాస్కరరావుకు మెమోంటోను ఇచ్చి సత్కరిస్తున్న దృశ్యం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్ : స్థానిక విజయరామరాజుపేట మరిడిమాంబ అమ్మవారి పండుగ అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు అధికసంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు చిన్నారులు చేసిన నృత్యప్రదర్శన ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పరుచూరి భాస్కరరావుకు నిర్వాహకులు మెమోంటోను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజయరామరాజుపేట గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ వితరణ



ఉడ్‌పేట స్కూల్‌కు కంప్యూటర్‌ను బహూకరిస్తున్న దృశ్యం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: అమెరికాలో నివాసముంటున్న అనకాపల్లి పట్టణానికి చెందిన మేడిదర్ల రాజేశ్వరి, సత్యనారాయణ దంపతులు 20వేల రూపాయలు విలువ చేసే కంప్యూటర్ సామగ్రిని జీవీఎంసీ ఉడ్‌పేట ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం ఆయన సోదరుడు కె. మధు ప్రధానోపాధ్యాయుడు కె. సత్యనారాయణకు అందజేశారు. ఇదే స్కూల్‌లో చదువుకొని విదేశాల్లో ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏదో విధంగా సహాయపడాలనే ఉద్దేశంతో నేటి విద్యార్థులకు ఉపయోగపడే విధంగా కంప్యూటర్‌ను బహూకరించామని కె. మధు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ పూర్వ విద్యార్థులు ఒమ్మిరాము, బి.నారాయణసింగ్, సతీష్, కొండబాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

17న వయో వృద్ధులకు గుర్తింపు కార్డుల పంపిణీ

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్ : స్థానిక గవరపాలెం వీవీ రమణ రైతుభారతిలో శనివారం వయో వృద్ధులకు గుర్తింపు కార్డుల పంపిణీ చేయనున్నామని గ్రామీణ వయో వృద్ధుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కాండ్రేగుల అప్పారావు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వృద్ధులు ఆ రోజు ఉదయం పది గంటలకు మూడు స్టాంప్‌సైజు ఫోటోలు, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డుల జెరాక్స్ కాపీలు తీసుకురావాలని ఆయన సూచించారు.

20న టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

కొయ్యూరు, న్యూస్‌లీడర్: ఈ నెల 20వ తేదీన తెలుగుదేశంపార్టీ పాడేరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం కొయ్యూరులో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.రామ్మూర్తి వై.వరహాలబాబు తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలు హాజరు కానున్నారన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు విధిగా హాజరుకావాలని కోరారు.

ఉపాధి పనులను అడ్డుకున్న కూలీలు

బకాయిలు చెల్లించాలని ధర్నా


పనులను అడ్డుకుంటున్న కూలీలు

బుచ్చెయ్యపేట,న్యూస్‌లీడర్: మండలంలోని విజయరామరాజుపేటలో ఉపాధి పనులను శుక్రవారం స్థానిక కూలీలు అడ్డుకున్నారు. ఏదాది కాలంగా తమకు రావలసిన బకాయి వేతనాలు చెల్లించిన తర్వాతనే తమ గ్రామంలో ఉపాధి పనులు చేపట్టాలని, అప్పటివరకు పనులను అడ్డుకుంటామని పలువురు కూలీలు ఆందోళన చేశారు.గట్టుపై ధర్నా చేసి నిరశన తెలిపారు. రోడ్డు చదును చేయడానికి అంతకు ముందు మట్టితవ్వుతున్నకూలీలను బాధిత కూలీలు అడ్డుకున్నారు. దీంతో వారు తమ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు.దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గత ఏదాది ఫిబ్రవరి నుండి జూలై నెల వరకు ఉపాధి పథకంలో గ్రామంలోని పంటకాలువలో పూడికతీత, రోడ్డు నిర్మాణ పనులను చేశారు. ఈ పనులు చేసిన వారిలో 32 మంది కూలీలకు వారు పనిచేసిన కాలానికి ఇప్పటికీ వేతనాలు విడుదల కాలేదు. ఏదాది కాలంగా వీరు వివిధ స్థాయిలలో ఆందోళనలు చేశారు. జిల్లా కలెక్టరేట్, మండల పరిషత్‌లలోను, ప్రజాప్రతినిధులను, వివిధ రాజకీయ పార్టీల నాయకులను కలిసి వినతి పత్రాలు సమర్పించి తమకు బకాయి వేతనాలు విడుదల చేయాలని కోరారు. గతంలో వీరి ఆధార్ కార్డులు ఇన్‌యాక్టివ్‌గా ఉండడం వలనే బకాయి వేతనాలు విడుదల కాలేదని సంబంధిత అధికారులు చెప్పడంతో వీరి ఆధార్ కార్డులను, బ్యాంక్ అకౌంట్లను అనుసందానించి మళ్లీ అమలులోకి తీసుకు వచ్చారు. తర్వాత 32 మందిలో కొద్ది మందికి వారికి రావలసిన బకాయిలలో సుమారు 10 నుండి 20 శాతం వేతనాలు మాత్రమే విడుదల చేశారు. ఇప్పటికీ కూడా ఒక్కొక్కరికీ రూ.10వేల నుండి 20 వేల వరకు బకాయిలు విడుదల కావలసి ఉంది. వీరిలో 10 మందికి ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదు. వీరికి పూర్తిగా రావలసి ఉంది.బేటి గంగమ్మ, కోరిబిల్లి అప్పలసర్స, బీశెట్టి నాగమణి, మళ్ల భూలక్ష్మి, చిత్రాడ ఈశ్వరమ్మ, పులిగా నాగమణి, చిత్రాడ శ్రీరాములు, ఊడికల సూరీడమ్మ, రాపేటి లక్ష్మి తదితరులు ఉన్నారు. తమ బాకాయిల కోసం అనేక సార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదని,తమ కూలి పనులు మానుకుని, స్వంత ఖర్చులతో అధికారుల చుట్టూ తిరిగామని ఆవేదన చెందారు. పనిచేస్తేనే గాని పూటగడవని తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు వచ్చి సమాదానం చెప్పే వరకు ఇక్కడి ఉపాధి పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు. కాగా వీరిలో కొంత మంది కూలీలు 100 రోజులు కంటే అధికంగా సుమారుగా 200 రోజుల పనిదినాలు పనిచేశామని చెబుతుండగా 100 రోజులకి మించి ఎవరికీ అనుమతి ఉండదని ఏఆర్‌బి మళ్ల జోగినాయుడు తెలిపారు. దీనిపై సంబంధిత ఉన్నతాధికారులకు ఎప్పటికపుడు నివేదిక ఇస్తున్నామని, త్వరలోనే వీరి బకాయిలు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. తమ సమస్యను ఏ ఒక్కరూ పట్టించుకోలేదని విలేకరుల వద్ద కొంత మంది కూలీలు ఆవేదన చెందారు.

అర్హులకు పింఛన్ ఇవ్వలేదని డీపీఓను నిలదీసిన గ్రామస్థులు


డిపిఒ వి.కృష్ణకుమారిని నిలదీస్తున్న గ్రామస్థులు

నాతవరం, న్యూస్‌లీడర్: అర్హులకు పింఛన్లు, ఉపాధి కూలీలకు సకాలంలో బిల్లులు రాలేదని, గృహ నిర్మాణ లబ్దిదారులకు బిల్లులు అందలేదని పల్లెనిద్ర కార్యక్రమంలో అధికారులను నిలదీశారు. గురువారం రాత్రి నాతవరం మండలం మన్యపురట్ల గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. డిపిఒ, మండల ప్రత్యేకాధికారి అయిన వి.కృష్ణకుమారి గ్రామంలో పర్యటించారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కూలీల బిల్లులు, గృహ నిర్మాణాల బిల్లులు రాకపోవడంపై గ్రామస్థులు పలువురు ఆమెపై ధ్వజమెత్తారు. అర్హులై ఉండి పింఛన్లు కూడా ఇవ్వడం లేదని డిపిఒను నిలదీశారు. ఈ సందర్భంగా డిపిఒ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. లేకుంటే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపిపోయే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రతీ ఒక్కరూ మరుగుదొడ్లు తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు, వైస్ ఎంపిపి వీసం చిట్టిబాబు, ఏఇ జయరాం పాల్గొన్నారు.

విజయవాడ రైల్వే డివిజన్ సభ్యునిగా పెరుమాళ్ల


ఉత్తర్వులను అందిస్తున్న ఎంపీ ముత్తంశెట్టి

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండల ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల వెంకటరావు విజయవాడ రైల్వే డివిజన్ సలహా సంఘం సభ్యునిగా రెండవసారి నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఇదే పదవిలో కొనసాగిన వెంకటరావుకు మరోసారి అవకాశం ఇస్తూ కేంద్ర రైల్వే శాఖ జారీ చేసిన ఉత్తర్వులను అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులమీదుగా పెరుమాళ్ల వెంకటరావు అందించారు. తనను మరోసారి రైల్వే బోర్డు పదవికి ఎంపిక చేసిన ఎంపీ ముత్తంశెట్టికి పెరుమాళ్ల వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు.

జాతీయ రహదారిపై ఆటోలపై ఆంక్షలు ఉపసంహరించుకోవాలి


తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆటో కార్మికులు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: జాతీయ రహదారిపై ఆటోలు తిరగకూడదు అనే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసహరించుకోవాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎలమంచిలి డివిజన్ ఆటోలు, మోటర్ యూనియన్ (ఏఐటీయూసీ) మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గనిశెట్టి ఏసుదాసు మాట్లాడుతూ అనకాపల్లి నుంచి అడ్డురోడ్డు వరకు జాతీయ రహదారిపై సాయంత్రం ఆరుగంటల తరువాత ఆటోలు తిరగకూడదనే అనే ఆర్టీవో ఆదేశాలను ఉపసంహరించుకోవాలని, ఆటో మోటారు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించాలన్నారు. ఈ ర్యాలీలో ఆటో యూనియన్ నాయకులు అల్లిమళ్ల నాగు, కక్కల మోహనరావు శ్రీను, అప్పల నాయుడు, చిన్న, డి.నాగు తదితరుల పాల్గొన్నారు.

త్వరలో తాండవలో బోటు షికారు

తాండవ రిజర్వాయర్ ఛైర్మన్ కొండబాబు

నాతవరం, న్యూస్‌లీడర్: త్వరలో తాండవ జలాశయంలో బోటు షికారు ఏర్పాటు చేస్తున్నట్లు తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తాండవ జలాశయం ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నందుకు, జలాశయంలో బోటు షికారు ఏర్పాటుపై రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడితో చర్చించినట్లు తెలిపారు. అదే విధంగా తాండవ జలాశయంలో చేపల వేటాడుతూ జీవిస్తున్న యువతకు బోట్లు అందించేందేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు

రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వినికిడి యంత్రం పంపిణీ



వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న రమణాజీ

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలో న్యూకాలనీలో గల రోటరీక్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో రోటరీ అధ్యక్షుడు బుద్ద రమణాజీ చేతుల మీదుగా వినికిడి యంత్రాన్ని అనకాపల్లికి చెందిన వెంకటరావుకు శుక్రవారం అందజేశారు. ఈ వినికిడి యంత్రాన్ని రోటేరియన్ శ్రీధరాల లక్ష్మణ్ సొంత నిధులతో అందజేయడం జరిగిందని రమణాజీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ బంకుపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ హిందూ ధర్మం యొక్క గొప్పతనాని గురించి ప్రసంగించారు. అదేవిధంగా స్వర్గీయ బికాం రాముునాయుడు స్మారక ఉపన్యాసం కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగిందని రమణాజీ చెప్పారు

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్య స్పందన


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల పంచాయతీ సామాజిక భవనంలో చెలికాని అచ్యుతరావు ట్రస్టు ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ నిర్వహణలో ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఉదయం నుంచి చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి సుమారు 230 మంది వచ్చి ఉచిత కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా సర్పంచ్ దంగేటి సూర్యారావు, ట్రస్టు అధినేత చెలికాని వెంకట అచ్యుతరావు కలిసి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చెలికాని అచ్యుతరావు మాట్లాడుతూ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, అపరేషన్ అవసరం ఉన్నవారికి శంకర్ ఫౌండేషన్‌లో ఉచితంగా అపరేషన్ చేయిస్తామని చెప్పారు. వీరందరికి మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేశామని చెప్పారు. కంటి అద్దాలు అవసరం ఉన్నవారికి తక్కువ ధరకే శంకర్ ఫౌండేషన్ ద్వారా కంటి అద్దాలు అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ వైద్యులు వెంకట కృష్ణ, శంకర్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ అరుణకుమార్, చెలికాని ట్రస్టు ప్రతినిధి రామానుజం పాల్గొన్నారు.

డైట్‌లో ప్రారంభమైన గూగుల్ ఆండ్రాయిడ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు

ఆపరేటింగ్ సిస్టమ్ ఆండ్రాయిడ్‌కు డిమాండ్ ఉంది
ఏపీపీఎస్ఎస్‌డీసీ శిక్షకులు మున్నయ్య తెలికుల



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఆపరేటింగ్ సిస్టమ్ ఆండ్రాయిడ్‌కు డిమాండ్ ఉందని ఏపీపీఎస్ఎస్‌డీసీ శిక్షకులు మున్నయ్య తెలికుల తెలిపారు. డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో గూగుల్ ఆండ్రాయిడ్ డెవలప్‌మెంట్‌పై వర్క్‌షాపును మున్నయ్య తెలికుల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీని ద్వారా మొబైల్ యాప్ తయారు చేయవచ్చునన్నారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సీహెచ్. ప్రభాకరరావు మాట్లాడుతూ ఈ వర్క్‌షాపు ద్వారా విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ ఈశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయగకరంగా ఉండేలా నైపుణ్యం పెంపొందించుకోవడానికి వర్క్‌షాపు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ ఎల్. ప్రసన్నకుమార్, వెంకటాచలపతి, నవీన్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

పేదలకు బియ్యం పంపిణీ


పేదలకు బియ్యం పంపిణీ చేస్తున్న దృశ్యం

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్: పట్టణంలోని వుప్పల రవికుమార్ హాల్‌లో వాసవిక్లబ్ వనితా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొని పలు ఆటల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జోన్ చైర్మన్ గ్రంధి మరిదయ్యశెట్టి హాజరై పేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వి.సుశీల, కె.పూర్ణిమ, ఎస్.సునీత, పి.పద్మజ, ఎం.రుద్రాణి తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్

15 నుంచి పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

విజయనగరం,న్యూస్‌లీడర్ : పశువులలో గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఈనెల 15 నుండి వచ్చేనెల 14 వరకు ఉచితంగా వేయడం జరుగుతుందని, విజయనగరం జిల్లాలో అన్ని గ్రామ పంచాయితీ ,హేబిటేషన్, మునిసిపాలిటీ పరిధిలో గల పశువులకు పశువైద్య సిబ్బంది గ్రామాలకు వచ్చి ఉచితముగా గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరుగుతుందని విజయనగరం పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా.వై.సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు.

37 వార్డులో 'దళిత తేజం' టీడీపీ కార్యక్రమం ప్రారంభం



దళిత తేజం కార్యక్రమంలో పాల్గొన్న వార్డు అధ్యక్షుడు గంకల

కంచరపాలెం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 37వ వార్డు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో 37వ వార్డు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గంకల అప్పారావు ఆధ్వర్యం లో వార్డు కమిటీ సమావేశం జరిగినది . ఈ సమావేశం లో ముందుగా స్వర్గీయ నంద మూరి తారకరామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు . వార్డు లో జరిగిన ఇంటింటి కి తెలుగుదేశం పార్టీ కార్యక్రమం ఘనంగా జరిగినం దుకు వార్డు అధ్యక్షులు గంకల అప్పారావు ప్రతి ఒక్క కార్య కర్తకు ధన్యవాదాలు తెలియజేసారు . అనంతరం వార్డు పరిధి లో గల సురేష్ రామ్ నగర్ లో జరుగుతున్న దళితతేజం - తెలుగుదేశం కార్యక్రమానికి వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి వార్డ్ అధ్యక్షులు గంకల అప్పారావు ఆధ్వర్యం లో దళిత గ్రామాలైన ఇందిరానగర్ -3 ,4 ,5 , మహాత్మగాంధీ నగర్ ,జవ హర్లాల్ నగర్ ,కప్పరాడ-1 ,2 పెద్దకూతురు-1,2, జగజీవన్ నగర్ తదితర గ్రామములలో పర్యటించి కప్పరాడ -2 లో ఉన్న . బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడనుండి పాదయాత్ర గా వచ్చి సురేష్ రామ్ నగర్ చేరు కొని తెలుగుదేశం పార్టీ పతాక ఆవిష్కరణ చేసి దళిత తేజం -తెలుగుదేశం పార్టీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ సమావేశంనకు వార్డు సెల్ అధ్యక్షులు మోర్త రాజారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి ఆవలనారాయణ స్వామి, ఉపాధ్యక్షుడు గొల్లమాల అప్పారావు, దళితనాయకులు, జయవర్మ, టేకేటి పాపయ్య, యాగంటి ఆదిలక్ష్మి, చెంగల శ్రీను, గుమ్మడి కుమారస్వామి, అంథోని, మోర్త గణేశ్వరరావు, గుర్రమ్మ, సిరసపిల్లి సత్యనారాయణరావు, రొంగలి మహేశ్వరావు, నాగరాజు, బాబు రావు, బోకం స్వామి నాయుడు, గురు ఈశ్వరరావు, పడే సత్యనారాయణ, శకుంతల, కడగాలి స్వామి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌కు నగరం సన్నద్ధం

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ స్వచ్ఛ భారత్ మిషన్, కార్యక్రమాలలో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేకు అన్ని విధాల విశాఖ నగరం సన్నద్ధంగా ఉన్నట్లు కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2015 సంవత్సరంలో ప్రారంభమైన స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో 205వ ర్యాంకు, 2016లో 5వ ర్యాంకు, 2017లో 3వ ర్యాంకు సాధించినట్లు వివరించారు. 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ప్రథమ స్థానం పొందడానికి జీవీఎంసీ సర్వసన్నద్ధ మైంది.గత ఏడాదిలో మూడవ ర్యాంకు సాధించిన జి.వి.ఎం.సి. 2018 స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలను తు.చ.తప్పక నిర్వహిం చినందున, స్వచ్ఛ సర్వేక్షన్‌కు సంబంధించిన 43 అంశాలను నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకున్నందున ఉత్తమ- ప్రథమ ర్యాంకు సాధనపై ఆశాభావం వ్యక్తం చేశారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నిరసన ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్రంలో చదువుకొనే విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంటు అందక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) డిమాండ్ చేసింది. 2016-17 విద్యాసంవత్సరంను కలుపుకొని పెండింగ్‌లు వున్న రూ. 252 కోట్లు కలుపుకుంటూ ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం, రూ. 2.158 కోట్లు విద్యార్థులకు బకాయి వుందన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమై ఎనిమిది నెలలు ఇప్పటి వరుకు ఏ ఒక్క కాలేజీకి ఫీజు రియంబర్స్‌మెంట్ మంజూరు చేయలేదని, గత విద్యాసంవత్సరా నికి సంబంధించిన రూ. 252 కోట్లు బకాయి వుందన్నారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ వాటి మీద ఆధారపడి చదివే విద్యార్థులు చలా మంది ఉన్నారని, దీనిని దృష్టిలో ఉంచు కొని ప్రభుత్వం ఈ విషయంలో జాప్యం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర నాయర్, జిల్లా అధ్యక్షులు జి. నగేష్, ఎ. రవి తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార నిర్వాహణపై విద్యార్థులకు వర్క్‌షాప్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: స్థానిక చైతన్య మహిళ డిగ్రీ, పీజీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డవలప్‌మెంట్ (ఏపీఎస్ఎస్‌డీసీ)వారి ఆధ్వర్యంలో ఎం.కాం విద్యార్థినులకు వ్యాపార వ్యవస్థాపన మీద మూడు రోజులు వర్క్‌షాప్ నిర్వహించ బడు తుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రమహాలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాల్యూ కిరణ్, సీతఓ కిరణ్, టెక్నాలజీస్ ట్రైనర్‌గా వ్యవహరించారు. ఇటువంటి వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులతో సృజనాత్మకత, వ్యాపార దృక్పథ లక్ష్యాలు ఏర్పడతాయని తెలియజేశారు. ఏపీఎస్ఎస్‌డీసీ ఇంఛార్జ్ శైలజ, కో-ఆర్డినేటర్ గణేష్, డీటీటీ కె.వి.భాగ్య పర్యవేక్షించారు.

క్రషర్, క్వారీల లారీలను అడ్డుకున్న మహిళలు

వేపాడ, న్యూస్‌లీడర్ మండలంలోని వేపాడ - వావిలపాడు రోడ్డులో తిరుగుతున్న వందలాది క్రషర్ క్వారీ లారీల కారణంగా దుమ్ము, ధూళి కమ్ముకోవడంతో ప్రజలంతా అనారోగ్యంపాలవుతున్నారంటూ వీలుపర్తి గ్రామానికి చెందిన మహిళలు లారీలు తిరగకుండా అడ్డగించారు. ఈ రోడ్డు పూర్తిగా శిథిలం కాగా లారీల వల్ల కమ్ముకుంటున్న ధూళిని నివారించేందుకు వాటరింగ్ చేస్తున్నప్పటికీ ఫలితం ఉండడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్రషర్ల యజమానులు ఒప్పందాన్ని ఉల్లంఘించి సక్రమంగా వాటరింగ్ చేయడం లేదని వారు ఆరోపించారు. శుక్రవారం క్రషర్ల యజమానులను పిలిపించి మాట్లాడి మహిళల కోరిక ప్రకారం చర్యలు చేపడతామని హామీ ఇవ్వడంతో వారు శాంతించారు

నిబంధనల ప్రకారమే పరీక్షలు నిర్వహించాలి



వినతిపత్రం అందిస్తున్న వైఎస్ఆర్ సీపీ ఎస్‌యూ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ ఆంధ్రాయూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల పరీక్షల షెడ్యూల్‌ను ఏప్రిల్‌కి మార్చాలని వైఎస్ఆర్ ఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు డిమాండ్ చేసారు ఆంధ్రా యూనివర్శిటీ అనుబంధ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 1,3,5వ సెమ్ ఎగ్జామ్స్ డిసెంబర్ నెలలో పరీక్షలు పూర్తయ్యాయి. మళ్లీ డిగ్రీ విద్యార్థులకు 2వ, 4వ, 6వ సెమిష్టర్ ఎగ్జామ్స్ మార్చి నెలలో నిర్వహించాలను కుంటున్నారు. యూనివర్శిటీ నిబంధనల ప్రకారం ఒక సెమిస్టర్‌కు మరొక సెమిస్టర్‌కు మధ్య కనీసం ఆరు నెలల గడువు వుండాలి. కాని యూనివర్శిటీ యాజమాన్యం దీనిని పరిగణనలోనికి తీసుకోకుండా నిరంకుశంగా మూడు నెలల కాలవ్యవధిలో నిర్వహించడం సరికాదు. అలాగే సెమిస్టర్ ఫీజు ఓడీ ఫీజులను తగ్గించాలి కోరారు. పరీక్షల షెడ్యూల్‌లను ఏప్రిల్, మే నెలలో నిర్వహించి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కాంతారావు, రాష్ట్ర కార్యదర్శులు బి.మోహన్‌బాబు, జోగారావు, రాష్ట్ర యువజన విభాగ అధికార ప్రతినిధి తుల్లి చంద్రశేఖర్ యాదవ్, కళ్యాణ్, రాధా, గౌతమ్, సాయికిరణ్, అశోక్, ప్రసాద్, బాలాజీ, రామిరెడ్డి, మణి మరియు అధిక సంఖ్యలో విద్యార్థులో పాల్గొన్నారు.

భూసార పరిరక్షణ - అధిక వ్యవసాయ ఉత్పత్తిపై

విద్యార్థులకు అవగాహన సదస్సు

విజయనగరం, న్యూస్‌లీడర్ : మహారాజ విజయరామ గజపతిరాజు కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగంలో దత్తత గ్రామమైన బొడ్డవలస పంచాయతీలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ కేంప్ నాలుగవరోజు సందర్భంగా ఆధునిక వ్యవసాయాభివృద్ధి విభాగం భూసార పరిరక్షణ - అధిక వ్యవసాయ ఉత్పత్తి మీద ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు గ్రామంలో గడప గడపనకు వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల వ్యవసాయ అధికారి సీనియర్ అగ్రికల్చర్ సైంటిస్టు డా.హరికృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు చేసేవిధానం ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మోపాడ లక్ష్మి, ఎన్ఎస్-ఎస్ పిఓ సర్వారావు, సహాయ ఆచార్యులు పి.శ్రీనివాసరావు, సహాయ ఆచార్యులు ఇ.కళ్యాన్, గెద్ద స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

దీక్షలను సందర్శించిన డీఎస్పీ



దీక్ష శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ

సీతంపేట, న్యూస్‌లీడర్ సీతంపేట ఆదివాసీ సంఘాలు,ఆదివా జేఏసీ రెండు కులాలు ను గిరిజనులు జాబితాలోకి చే ర్చవద్దు అంటూ44రోజుల నుండి చేస్తున్న రిలే నిరాహారదీక్ష లనుగురువారం పాలకొండ డీఎస్పీ స్వరూపారానిసందర్శించారు.శాంతి యుతంగా ,దీక్షలు చేపట్టాలని గిరిజన నాయకులు కుతో ఆమె తెలిపారు. సాయంత్రం వరకు ఎస్ఐలు కె.రాము, శ్రీని వాసరావు సీఐ దీక్షల వద్ద ఉన్నారు



9వ వార్డు ఎస్సీ కాలనీలో జరిగిన చంద్రన్న ముందడుగు దళిత తేజం-తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుడుమూరి గోవింద్, గాడి సత్యం, బుగత సత్యనా రాయణ, నియోజక వర్గం దళిత నాయకులు పాల్గొన్నారు
-న్యూస్‌లీడర్, విశాఖపట్నం.

రెవెన్యూ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ వివేక్ యాదవ్

విజయనగరం,న్యూస్‌లీడర్ : రెవెన్యూ ఉద్యోగుల రాష్ట్రస్థాయి ఐదవ క్రీడా సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొని జిల్లాకు 12 బహుమతులు సాధించిన రెవెన్యూ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అభినందించారు. ఈనెల 9, 10, 11 తేదీలలో తూర్పుగోదావరి జిల్లా కాకినాడ క్రీడా మైదానంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడల్లో విజయనగరం జిల్లా నుండి రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ పేడాడ జనార్ధన్, జిల్లా ఏపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.గోవింద నేతృత్వంలో 85 మంది రెవెన్యూ క్రీడాకారులు రాష్ట్రస్థాయి క్రీడల్లో ప ఆల్గొని సత్తా చాటారు. గురువారం క్రీడల్లో సాధించిన బహుమతులను జిల్లా కలెక్టర్ వివేక్‌యాదవ్, జాయింట కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్ లకు చూపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడలలో పాల్గొని బహుమతులు సాధించడం కంటే భాగస్వామ్యం ముఖ్యమని చెప్పారు. రానున్న రోజుల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. రాష్ట్రస్థాయి క్రీడల్లో జిల్లా ఐదవ స్థానంలో నిలిచిందని చెప్పారు. మార్చ్ ఫాస్ట్‌లో ప్రథమ, క్రికెట్‌లో ద్వితీయ బహుమతు లను సాధించారు. మహిళల కేరమ్స్ సింగిల్స్ విభాగంలో వి.నారాయణమ్మ (ప్రథమ), పి.వసంత (ద్వితీయ) బహుమతులను సొంతం చేసుకున్నారు. అదే విధంగా మహిళల కేరమ్స్ డబల్స్‌లో వి.నారాయణమ్మ, పి.వసంత ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. పురుషుల కేరమ్స్ సింగిల్స్‌లో వై.వి.సత్యనారాయణ ప్రథమ స్థానంలో నిలిచారు. మహిళలు 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పోటీల్లో ఎం.సుశీల ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. పురుషుల 400 మీటర్లు పరుగులో పి.నరేష్, పి.ప్రసాద్, ఎస్.సతీష్, బి.వినోద్ ద్వితీయ స్థానంలో నిలిచారు. మహిళల జావెలిన్‌త్రోలో ఎం.ఉమ ద్వితీయ బహుమతి గెలుపొందారు. పురుషుల షాట్‌పుట్ విభాగంలో జి.హేమంత్‌కుమార్ రెండవ బహుమతి గెలుచుకున్నారు. రాణి రుద్రమదేవి మోనో యాక్షన్‌లో జిల్లాకు బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఆర్ఎస్ రాజ్‌కుమార్, రాష్ట్ర రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.జనార్ధన్, విజయనగరం జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు టి.గోవింద, కల్చరల్ స్పోర్ట్స్ సెక్రటరీ ఎస్.శ్రీనివాసరావు, పలువురు రెవెన్యూ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల నిర్వహణపై శిక్షణ



మాట్లాడుతున్న రెడ్‌క్రస్ ప్రతినిధులు

సీతంపేట, న్యూస్‌లీడర్ సీతంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్క్రాస్ ,యువజన సర్వీసుల శాఖకలసి మూడు రోజులు పాటు విపత్తులు వచ్చేట ప్పు చేసేకార్యక్రమాలపై శిక్షణను ఏర్పాటు చేశారు. దీనిపైఅవగాహన విద్యార్థులు కల్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్స్ పాల్ డా ర,యన్ స్ స్ పీఓ. శంకర రావు,రెడ్రస్ ప్రతినిధి ఆనందరావు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జహీర్ అహ్మద్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ప్రముఖ సంఘ సేవకులు, స్నేహజ్యోతి స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్ 23వ వార్డులో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్థానిక రంగరీజువీధి రామచంద్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్, ఇతర విద్యా సామాగ్రిని పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న చాలా మంది పేద విద్యార్థులు పుస్తకాలు కొను క్కోలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రతీ ఏడాది రెండు పర్యాయాలు పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమంది రామారావు, చెల్లా శిరీష్ కుమార్, షేక్ షఫీవున్, నూకరాజు, అప్పారావు, అప్పలరాజు, సోంబాబు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

మెంటాడ, న్యూస్‌లీడర్ : మండలంలోని పెదమేడపల్లిలో గల ఆదర్శ పాఠశాలను ఆర్ఎంఎస్ఏ స్పెషల్ ఆఫీసర్ జిసి శ్రీనివాసురావు గురువారం పరిశీలన నిమిత్తం సందర్శించారు. ఆయన స్కూల్, హాస్టల్‌కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన బడ్జెట్ ఎంత వాటి ఖర్చులు, పాఠశాలలో ఉన్న సమస్యలు అడిగి తెలుసు కున్నారు. పాఠశాలకు సంబంధించిన అన్ని రికార్డులు క్షుణ్ణంగా పరిశీలన చేశారు. స్పోర్ట్స్‌లో విద్యార్థులు చూపుతున్న ఉత్సాహాన్ని, ఆసక్తిని బట్టి పి.టి.సార్ రాదిషన్ అభినందించారు. పాఠశాల నిర్వహణపై ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసులు, వై.శ్రీనివాసరావును అనురాధను జిసి శ్రీనివాసరావు అభినందించారు

వేపాడ హైస్కూల్‌కు గోడ గడియారాల వితరణ

వేపాడ, న్యూస్‌లీడర్ : మండల కేంద్రం వేపాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 10 గోడ గడియారాలను వితరణగా అందించారు. ఈ పాఠశాలలో 2008-09 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు విద్య నందించిన పాఠశాల రుణాన్ని తీర్చుకోవాలన్న తలంపు తో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.జె. వర్మకు ఈ గోడ గడియారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ బ్యాచ్‌కి చెందిన కొంతమంది విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొ న్నారు. ఈ సందర్భంగా హెచ్.ఎం. ఎం.జె.వర్మ, విద్యారులు వారిని అభినందించారు

కృపారాణిని పరామర్శించిన మంత్రి అచ్చెన్నాయుడు



టెక్కలి న్యూస్‌లీడర్ స్థానిక టెక్కలి కేంద్ర మాజీ మంత్రి డా.కృపారాణి మాతృమూర్తి కౌసల్యమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులు డా.కృపారాణి, డా.రామ్మోహనరావులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన్న, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు , నాయకులు,అనంతరం ,కాంట్రగడ ప్రెసిడెంట్, అన్న కుమారుడు ఇటీవలే మృతి చెందారు,పరామర్శించారు,ఆయనతో పాటు,ప్రజాప్రతినిధులు, పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

చిరస్మరణీయుడు మట్టపల్లి చలమయ్య



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో విశాఖ అన్నదాత పేరుగాంచిన దివంగత మట్టపల్లి చలమయ్య సంస్మరణార్థం పరిపూర్ణానంద సరస్వతి స్వామిచే ప్రవచనం ఏర్పాటు చేశారు. మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పరిపూర్ణానంద సరస్వతి స్వామి పాల్గొని జ్యోతిని వెలిగించి సంస్మరణ సభను ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ మట్టపల్లి చలమయ్య తన యావత్ జీవితాన్ని అన్న ప్రసాద వితరణకు అంకితం చేసిన ధన్యజీవిగా, చిరస్మరణీయులుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, విజయని ర్యాంక్ కంపెనీ అధినేత డాక్టర్ ఎస్. విజయకుమార్, పైడా విద్యాసంస్థ అధినేత పైడా కృష్ణ ప్రసాద్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, మట్టపల్లి చలమయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు ఎం. హనుమంతురావు, ఎం. సత్యనారాయణరావు, ఎం. విశ్వేశ్వరరావు, ఎం. తేజ, ఎం. అవినాష్, చలమయ్య కుటుంబసభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దుర్గంధ భరితం కరణాల వీధి



మురుగునీరుతో నిండి వున్న కరణాల వీధి కాలువ

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండల కేంద్రంలో గల కరణాలవీధిలో డ్రైనేజీలులో పూడికతీయక పోవడంతో పక్కన నివసిస్తున్న ప్రజలు దోమలు, ఈగలు దుర్గంధంతో నరకయాతన పడుతున్నామని కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ డ్రైనేజీపై పైకప్పులు లేకపోవడం. ఇందులో మురుకినీరు బయటకు పారుతుండడం వలన ఈగలు, దోమలు దుర్గంధ భరితమైన కంపు ఈ కాలనీ వాసులు రోగాల భారిన పడుతున్నారు. ఈ డ్రైనేజీ పక్క గుండా నడవాలంటే కాలనీ వాసులు బయపడుతున్నారు. ఈ డ్రైనేజీని కనిసం వారంకు ఒక్క సారి అయిన క్లీన్‌చేసి బ్లీచింగ్ చల్లి దొమలునుంచి, ఈగలు , కంపు లేకుండా చేయాలని ఎన్నో సార్లు స్థానిక ఈఓను విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని పట్టన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు డబ్బీరు ప్రదీప్ అన్నారు. కనీసం పంచాయతీ స్లీపర్లుకు పెట్టి క్లీను చేయమంటే స్లీపర్లుకు అంత ఖాళీగా ఎక్కడ ఉన్నారని అన్నారని ఆయన తెలిపారు. ఈవిషంపై ఉన్నతాధికారులు స్పందించి కాలనీ వాసులకు ఈ కంపు బారీనుంచి విముక్తి చేయాలని వారు కోరారు.

ఎస్వీ రాఘవేంద్రరావుకు

ఎలయన్స్ క్లబ్ జీవితకాల సాఫల్య పురస్కారం



విజయనగరం,న్యూస్‌లీడర్ : ప్రముఖ సాహితీవేత్త, పద్య కవితిలక, సరసకవి, గురుశ్రేష్ఠ, సహృదయ కవిచక్రవర్తిగా పేర్గాంచిన రాజమహేంద్రవరంకు చెందిన యస్వీ రాఘవేంద్రరావుకు తెలుగు సాహిత్యం కోసం కృషిచేస్తున్నందులకు ఈ నెల 18వ తేదీన ఎలయన్స్‌క్లబ్ జీవితకాలసాఫల్య పురస్కారం ప్రదానం చేయనున్నామని క్లబ్ వైస్ గవర్నర్ సముద్రాల గురుప్రసాద్ అన్నారు.

సర్పంచ్ పోటీ అభ్యర్థి ఓటు తొలగించారు



ఓట్లు తొలగింపుపై విలేకర్లుతో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ కోటబొమ్మాళిలో ప్రముఖ వాణిజ్యవేత, స్థిరనివాసి వచ్చే ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీచేయబోయే వ్యక్తిని ఓటరు జబితాలో తొలగించడం పట్ల వైకాపా రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బోయిన నాగేశ్వరరావు అన్నారు. ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ సంపతిరావు హేమసుందరరాజు అధ్యక్షుతన ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ బద్దంగా ప్రతి వ్యక్తికి సంక్రమించనున్న ఓటు హక్కుకు భంగం వాటిల్లే విధంగా వ్యవహరించటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అని, తెలుగుదేశం నాయకులు ఒత్తిడి మేరకే అధికారులు ఓటర్లు జాబితా నుం చి పేర్లు తొలగిస్తున్నారని నాగేశ్వరరావు ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి కాళ్ళ సంజీవరావు, మూల అప్పన్న పాల్గొన్నారు.

అంగన్‌వాడీ హెల్పర్ మృతి

కోటబొమ్మాళి,న్యూస్‌లీడర్: మండలంలో గల చీపుర్లుపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామానికి చెందిన అంగన్‌వాడీ హెల్పర్ నెయ్యిల అప్పలమ్మ (42) మృతి చెందింది. మొదడు జబ్బుతో బాధపడుతున్న ఆమె శ్రీకాకుళం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించిదని డాక్టర్లు చెప్పటంతో స్వగ్రామం తీసుకు రాగా ఆమె మృతి చెందింది. అప్పలమ్మ మృతిపట్ల సర్పంచ్ గొండు లక్ష్మణరావు, గ్రామ పెద్దలు సనపల కరుణ్‌కుమార్, హనుమంతు వెంకటరావు, మెండ తిరుపతిరావులు ప్రగాడ సంతాపం వ్యక్తం చేశారు. అప్పలమ్మ నిత్యం అంగన్వాడీ సెంటర్లులో ఉండి పిల్లల సంరక్షణ చూస్తు తల్లిదండ్రుల నుంచి గ్రామ ప్రజలు నుంచి అభిమానాన్ని పొందింది. అమె మృతితో గ్రామంలో విచార చాయలు అలముకున్నాయి.

సంచలన వార్తాపత్రిక
లీడర్

విశాఖపట్నం
శనివారం 17-2-2018

ఇక చెలరేగిపోండి



న్యూఢిల్లీ :

సరిహద్దులో పాకిస్థాన్ కవ్వింపు చర్యలపై భారత సైన్యం కీలక ప్రకటన చేసింది. ఇకపై సహించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. నియంత్రణ రేఖ వెంబడి పాక్ కాల్పులను ధీటుగా స్పందించాలని.. ఇందుకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నట్లు సైన్యాధికారులకు(కమాండర్) ఆదేశాలు జారీ చేసింది.

'గత కొన్ని వారాలుగా సరిహద్దు వెంబడి పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. రాను రాను ఈ ఘటనలు పెరిగిపోతున్నాయి. దానికి భారత్ కూడా గట్టి సమాధానమే ఇస్తోంది. ఇకపై దూకుడు మరింత పెంచండి. పాక్ సైన్యం కాల్పుల ఒప్పందాన్ని ఉల్లంఘించినా, ఉగ్రవాదులకు దాడులకు-చొరబాటులకు యత్నించినా మీరూ ధాటిగానే సమాధానం ఇవ్వండి. వారికి అడ్డుకట్ట వేసేందుకు ఎంతటికైనా తెగించండి. ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా.. చర్యలకు దిగినా... సైన్యం మీకు పూర్తి సహకారం అందిస్తుంది' అంటూ ఉత్తర్వుల్లో పేర్కొంది.

కాగా, తాజాగా సరిహద్దులో దాడులు తీవ్ర తరం కావటం చూస్తున్నాం. జమ్ము లోని రాజౌరీ ఉగ్రదాడిలో నలుగురు సైనికులు, సుంజువాన్ మిలిటరీ స్టేషన్ పై ఉగ్రదాడిలో ఓ పౌరుడు సహా ఆరుగురు సైనికులు వీర మరణం పొందిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలతో ఇకపై ఉపేక్షించాల్సిన అవసరం లేదని భారత సైన్యం నిర్ణయించుకున్నట్లు స్పష్టమౌ తోంది. భారత రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కూడా 'పాక్ ఇందుకు తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుంది' అని వ్యాఖ్యానించటం తెలిసిందే.



కర్ణాటక, తమిళనాడులో భారీ బందోబస్తు



బెంగళూరు/చెన్నై:

దశాబ్దాలుగా సాగుతున్న కావేరీ నదీ జలాల వివాదంపై సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెల్లడించనుంది. నీటి పంపకంపై 2007 నాటి కావేరీ జల వివాద పరిష్కార ట్రిబ్యునల్ తీర్పును వ్యతిరేకిస్తూ తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలు వేర్వేరుగా సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం గతేడాది సెప్టెంబరు 20న తీర్పును రిజర్వులో పెట్టింది. ఈ నేపథ్యంలో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.

బెంగళూరు వ్యాప్తంగా 15వేల పోలీసు సిబ్బందిని విధుల్లో ఉంచినట్లు నగర పోలీస్ కమిషనర్ తెలిపారు. వీరితో పాటు కర్ణాటక స్టేట్ రిజర్వ్ పోలీస్, ఇతర బలగాలను కూడా మోహరించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎలాంటి అల్లర్లు చోటుచేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ఇక మైసూరు నుంచి హోసూర్ సరిహద్దు వరకు 6వేల మంది రిజర్వ్ పోలీసు బలగాలను రంగంలోకి దించారు. అయితే ఎలాంటి అంక్షలు లేనప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా తమిళనాడు-కర్ణాటక మధ్య బస్సు సర్వీసులను నిలిపివేశారు. 2007 నుంచి కావేరీ వివాదం కొనసాగుతున్నా 2016లో ఇది తీవ్ర రూపం దాల్చిన విషయం తెలిసిందే. తమిళనాడుకు నీటిని విడుదల చేయాలని కర్ణాటకకు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది సుప్రీంకోర్టు. ఈ విషయంపై కర్ణాటకలో ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. మరోవైపు 2017లోనూ తమిళనాడు రైతులు దిల్లీ వెళ్లి రోజుల తరబడి దీక్షలు చేసిన విషయం తెలిసిందే. దీంతో విచారణ చేపట్టిన న్యాయస్థానం.. నేడు తీర్పు వెలువరిచే అవకాశముంది.

కాగా.. కావేరీ వివాదంపై చర్చించేందుకు తమిళనాడు ముఖ్యమంత్రి పళనిస్వామి కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు ఫోన్ చేసినట్లు తెలుస్తోంది. అయితే పళని ఫోన్‌కు సిద్ధరామయ్య స్పందించలేదని తమిళనాడు అధికారిక వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా.. కర్ణాటకలో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయపరంగా నేటి తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది.

అంబేడ్కర్‌కు పవన్ ఘన నివాళి



హైదరాబాద్:

ఏపీకి ఇచ్చిన విభజన హామీల లెక్కలను తేల్చేందుకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఏర్పాటైన సంయుక్త నిజనిర్ధారణ కమిటీ ఈ మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం కానుంది. ఇందులో భాగంగా ట్యాంక్‌బండ్ వద్దనున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అక్కడకు చేరుకున్న పవన్ అభిమానులు పెద్దసంఖ్యలో నినాదాలు చేశారు. రెండు రోజులపాటు జరిగే సమావేశానికి లోక్‌సత్తా జయప్రకాశ్ నారాయణ్, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ్‌కుమార్, కొణతాల రామకృష్ణ, సీపీఎం మధు, సీపీఐ రామకృష్ణ, ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్, పలువురు రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు హాజరుకానున్నారు.

స్కూళ్లలో తుపాకుల కలకలం

వాషింగ్టన్ :

అమెరికాలోని పలు పాఠశాలలో తుపాకులు లభ్యం కావటం కలకలం రేపుతోంది. ఫ్లోరిడా మారణహోమం తర్వాత అప్రమత్తమైన అధికారులు పలు స్కూళ్లలో సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తుపాకులను కలిగి ఉన్న పలువురు విద్యార్థులను అరెస్ట్ చేయగా.. తల్లిదండ్రులు ఉలిక్కి పడ్డారు.

గురువారం ఉత్తర టెక్సాస్‌లోనే ఇద్దరు విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఫ్లవర్ మౌండ్ మర్కస్ హైస్కూల్‌లో తుపాకీ, మందుగుండు సామాగ్రితో ఉన్న ఓ విద్యార్థి(16)ని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. తోటి విద్యార్థులు అందించిన సమాచారం మేరకు ప్లానో వెస్ట్ హై స్కూల్‌లో ఓ విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటన చోటు చేసుకోకుండా వారిని అరెస్ట్ చేశామని అధికారులు తెలియజేశారు.

గార్లాండ్‌లో చోటు చేసుకున్న ఘటనలో మరో విద్యార్థిని అరెస్ట్ చేశారు. సౌత్ గార్లాండ్ హైస్కూల్‌లో సెల్ ఫోన్ దొంగతనం అయినట్లు ఫిర్యాదు అందగా పోలీసులు సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ విద్యార్థి బ్యాగ్‌లో తుపాకీ దొరికింది. ఇక మరో రెండు చోట్ల దాడులకు పాల్పడతామని బెదిరించిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఆర్లింగ్టన్‌లోని నికోలస్ జూనియర్ హైస్కూల్‌లో ఓ విద్యార్థి(13)ని, వెదర్‌ఫోర్డ్ హైస్కూల్‌లో ఓ బాలికను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.



సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిపోతోందని.. అయితే వాటిని తేలికగా తీసుకోకుండా తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలంటూ తల్లిదండ్రులను ఉద్దేశించి పోలీస్ శాఖ ఓ లేఖ విడుదల చేసింది. ఫ్లోరిడా రాష్ట్రంలోని పార్క్‌లాండ్ మేజరీ స్టోన్‌మన్ డగ్లస్ హైస్కూల్‌లో 19 ఏళ్ల మాజీ విద్యార్థి విచ్చలవిడిగా కాల్పులకు దిగి 17 మందిని పొట్టనబెట్టుకున్న ఘటన తెలిసిందే.

తత్కాల్ టికెట్లపై వంద శాతం రిఫండ్



న్యూఢిల్లీ:

తత్కాల్ ప్రయాణికులకు రైల్వేశాఖ గురువారం శుభవార్త తెలిపింది. తత్కాల్ కింద బుక్‌చేసుకున్న టికెట్లపై 100 శాతం రీఫండ్‌ను అందించనున్నట్లు రైల్వేశాఖ వెల్లడించింది. ఈ-టికెట్లతో పాటు కౌంటర్‌లో తీసుకున్న టికెట్లకు కూడా రీఫండ్ వర్తిస్తుందని పేర్కొంది. కింద పేర్కొన్న ఐదు సందర్భాల్లో టికెట్ ధర మొత్తాన్ని ప్రయాణికులకు తిరిగి చెల్లిస్తామంది.

1) ఒకవేళ రైలు రాక మూడు గంటలు అంతకన్నా ఎక్కువ ఆలస్యమైనప్పుడు.

2) రైలును దారి మళ్లించినప్పుడు.

3) రైలును దారి మళ్లించిన తర్వాత ప్రయాణికులు ట్రైన్ ఎక్కాల్సిన స్టేషన్ లేదా దిగాల్సిన స్టేషన్ లేదా రెండూ కొత్త మార్గంలో లేకపోతే.

4) ప్రయాణికులు ఎక్కాల్సిన కోచ్‌ను రైలుకు అనుసంధానించకపోతే, అధికారులు ప్రయాణికులకు ప్రత్యామ్నాయం కల్పించనప్పుడు.

5) రైలులో రిజర్వేషన్ చేసుకున్నదానికి బదులుగా లోయర్ క్లాస్‌లో ప్రయాణించేందుకు ప్రజలు ఇష్టపడకపోతే (ఒకవేళ ప్రయాణికులు ఇందుకు అంగీకరిస్తే రెండు టికెట్లకు మధ్య ఉన్న తేడాను రైల్వేశాఖ ఆ ప్రయాణికుడికి చెల్లిస్తుంది).

నటుడు చలపతిరావుకు గాయాలు.!



హైదరాబాద్ :

టాలీవుడ్ సీనియర్ నటుడు చలపతిరావుకు స్వల్ప గాయాలయ్యాయి. ఫిల్మ్‌సిటీలోని ఓ షూటిం గ్‌లో పాల్గొన్న ఆయన బస్సు వెనుక నిచ్చెన ఎక్కుతుండగా ప్రమా దవశాత్తు కిందపడ్డారు. దీంతో ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం చలపతిరావు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అల్లరి నరేష్ సినిమా షూటింగ్ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. చలపతిరావు ఆరోగ్యంపై ఆందోళన చెందవద్దని, చికిత్స అందిస్తున్నామని వైద్యులు తెలిపారు. చలపతిరావు ఆరోగ్య పరిస్థితిని చిత్ర నిర్మాత దాక్టర్లను అడిగి తెలుసుకుంటున్నారు. చలపతిరావు ఆరోగ్యంపై హీరో నరేష్ కూడా వాకబు చేశారని సమాచారం.

6 గంటల్లో 2,501 మందికి రక్తపరీక్షలు

గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు

ఖర్గాన్:

మధ్యప్రదేశ్‌లోని ఖిఖాన్‌గాన్ నగరంలో ఓ స్వచ్ఛంద సంస్థ 6 గంటల్లోనే 2,501 మందికి రక్త పరీక్షలు నిర్వహించి గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదిం చింది. లక్ష్య పరివార్ అనే సంస్థ వాలంటైన్స్ డే సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించింది.

దీంతో అంతకుముందు అమెరికా లోని కాలిఫోర్నియాలో ఆరు గంటల్లో 1,460 మందికి రక్తపరీక్షలు నిర్వహిం చి నెలకొల్పిన రికార్డు కనుమరుగైందని గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఆసియా హెడ్ మనీశ్ వైష్ణోయ్ అన్నారు. రక్త పరీక్షల్ని తమ టీం కెమెరాలతో రికార్డు చేసిందని వెల్లడించారు. సంస్థ కన్వీనర్ చందనా శర్మకు వైష్ణోయ్ రికార్డుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు.



పొర్లుదండాలతో కైలాసగిరి ప్రదక్షిణ

శ్రీకాళహస్తి :


ఎక్కడైనా పొర్లుదండాలు ఆలయాల్లో చేస్తుంటారు. తిరుపతికి చెందిన భక్తుడు సుధాకర్ ఏకంగా శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ చేసి మొక్కు చెల్లించారు. 21 కిలో మీటర్ల దూరం కల్గిన రోడ్డు మార్గం గుండా సోమవారం ఆయన పొర్లుదండాలు ప్రారంభించారు. రోజుల పాటు పొర్లుదండాలు చేసి గురువారం సాయంత్రంతో ముగించారు. మార్గమధ్యలో.. అటు వైపుగా వెళ్తున్న సినీనటుడు సత్యప్రకాష్ ఆయన మొక్కును చూసి అభినందించారు. రాళ్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో సుధాకర్ వెంట వచ్చిన వాళ్లు దుప్పట్లుపరస్తూ సహకరించారు. పొర్లుదండాలతో గిరిప్రదక్షిణ చేసిన మొదటి వ్యక్తి సుధాకరేనని స్థానికులు చెబుతున్నారు.



15 ఏళ్లు నిండిన వాహనాలకు బ్రేక్

తుది రూపు సంతరించుకుంటున్న నూతన విధానం

మీరు వాడుతున్న వాహనం వయసు 15 ఏళ్లు నిండిందా? అయితే ఇక రోడ్డెక్కడం కుదరదు. దేశంలో రోజురోజుకీ పెరిగిపోతున్న వాహన కాలుష్యాన్ని నివారించేందుకు కేంద్రం కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. 15 ఏళ్లు నిండిన వాహనాలను రద్దు చేయాలని యోచిస్తున్నట్లు కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన విధానాన్ని రూపొందిస్తున్నామని, త్వరలోనే దీనికి తుది రూపు వస్తుందన్నారు. ఇందుకోసం నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తున్నట్లు చెప్పారు.



15 ఏళ్లు నిండిన వాహనాలను స్క్రాప్ (తుక్కు)గా మారుస్తామని మంత్రి తెలిపారు. దేశం ఆటోమొబైల్ రంగానికి ప్రధాన కేంద్రం కాబోతోందన్న గడ్కరీ.. వాహనాల తుక్కును వాహనాల విడిభాగాలు, ఇతర వస్తువుల తయారీకి ఉపయోగిస్తామని వివరించారు. ఫలితంగా ముడి సరుకులు మరింత చవగ్గా లభిస్తాయని, ఉత్పాదక వ్యయం గణనీయంగా తగ్గుతుందని అన్నారు.

పిట్ట కొంచెం..కూత ఘనం

మైసూరు:

పెద్దవాళ్లు సైతం విస్తుపోయేలా బైకులు, కార్లను అలవోకగా నడుపుతూ ప్రతీ ఒక్కరి దృష్టిని ఆకర్షిస్తున్న ఏడేళ్ల బాలిక రిఫా తాజాగా లారీని నడిపి గోల్డెన్ బుక్ ఆఫ్ వాల్డ్ రికార్డులో స్థానం సంపాదించడానికి ప్రయత్నించారు. నగ రంలోని సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న రిఫా తస్కిన్ ఇటీవల ముగిసిన దసరా ఉత్సవాల్లో కూడా బైకులు, కార్లతో సాహస విన్యాసాలు చేసి ఔరా అనిపించుకున్నారు. తమ సాహస విన్యాసాలతో గోల్డెన్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించాలనే కాంక్షతో ఆదివారం నగరంలోని ఈద్గా మైదానంలో అశోక్ లైలాండ్‌తో పాటు పదమూడు రకాల వాహనాలతో సాహస విన్యాసాలు చేశారు. ఏడేళ్ల ప్రాయంలోనే రిఫా చేస్తున్న సాహస విన్యాసాలు ప్రతీఒక్కరినీ అబ్బురపరిచాయి.



ఫేస్‌బుక్ ఖాతాకూ ఆధార్?

పాన్ కార్డు, బ్యాంకు ఖాతా, మొబైల్ నంబర్ ఇలా ప్రతిదానికీ ఆధార్ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే. ఇకపై ఫేస్‌బుక్ ఖాతా తెరవాలన్నా ఆధార్ కావాలా? అవుననే అంటోంది ఫేస్‌బుక్. అలాగని కంగారు పడాల్సిన పనేం లేదు. ఫేస్‌బుక్ అడుగుతోంది కేవలం ఆధార్ కార్డులో ఉన్న పేరు మాత్రమే. అది కూడా కొందరికి మాత్రమేనని, తప్పనిసరేం కాదని అంటోంది ఈ సోషల్‌మీడియా దిగ్గజం. ఫేస్‌బుక్‌లో నకిలీ ఖాతాలకు కొదవే లేదు. అసలు పేరు ఉన్నప్పటికీ వేర్వేరు పేర్లతో చలామణీ అవుతున్నవారి సంఖ్య కోకొల్లలు. అందుకే ఫేస్‌బుక్‌లో కొత్తగా ఖాతా తెరవాలనుకునేవారికి ఆధార్ కార్డుపై ఉండే పేరును అడుగుతోంది. దానిపై ఉన్న పేరును ఇవ్వడం ద్వారా మీ స్నేహితులు, బంధువులు మిమ్మల్ని గుర్తించడం సులభమవుతుందని అంటోంది. అయితే, ఇది అందరికీ కనిపించడం లేదు. కేవలం మొబైల్ సైట్‌లో ఎవరైతే కొత్తగా ఫేస్‌బుక్ ఖాతా తెరవాలనుకుంటున్నారో వారికి మాత్రమే ఇలా అడుగుతోంది.

ఇది కేవలం ఐచ్ఛికం మాత్రమేనని, ఆధార్ కార్డుపై ఉన్న పేరు కూడా తప్పనిసరి కాదని ఫేస్‌బుక్ చెబుతోంది. మరోవైపు నకిలీ ఖాతాల ఏరివేతకు ఫేస్‌బుక్‌కు ఇది ప్రత్యామ్నాయంగా ఉపయోగపడుతుందని భావిస్తోంది.

అత్యాచార బాధితులకు పరిహారం ఆరు వేలేనా?



మధ్యప్రదేశ్ :

అత్యాచార బాధితులకు రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పరిహారంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "అత్యాచార బాధితులకు పరిహారం కింద ఆరు వేలేనా? ఇవ్వడం...మీరేమైనా 'ఛారిటీ' నడిపిస్తున్నారా?" అంటూ గురువారం మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంపై కోర్టు తీవ్రంగా మండిపడింది. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం నుండి అత్యధికంగా నిధులు అందుకుంటున్న రాష్ట్రాల్లో ఒకటైన మధ్యప్రదేశ్ తమ రాష్ట్రంలోని ఒక్కో అత్యాచార బాధితురాలికి ఆరు వేల రూపాయల నుండి ఆరువేల ఐదు వందల రూపాయల చొప్పున పరిహారం చెల్లిస్తుండటాన్ని మదన్ బి లోకూర్, దీపక్ గుప్తాలతో కూడిన సుప్రీం ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. పరిహారానికి సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను పరిశీలించిన సందర్భంగా ధర్మాసనం ఈ మేరకు ఘాటుగా స్పందించింది. మధ్యప్రదేశ్‌లో మొత్తం 1951 మంది అత్యాచార బాధితులున్నారు. వారిలో ఒక్కొక్కరికి రూ.6500 చొప్పున పరిహారాన్ని ఎలా నిర్ణయిస్తారు? అంటూ ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. 'అసలు ఒక్కో అత్యాచారాన్ని రూ.6500 అని ఎలా లెక్కగడుతారు? ఇది పూర్తిగా స్పృహలేనితనం' అంటూ ధర్మాసనం మండిపడింది. నిర్భయ నిధి కింద అందుకున్న నిధుల తాలూకూ వివరాలను తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను సుప్రీంకోర్టు గతనెల ఆదేశించిన సంగతి తెలిసిందే.

రూ.1500కోట్లు వస్తే..రూ.494కోట్లు ఖర్చుపెట్టారు

దిల్లీ:

గతేడాది జరిగిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం రాజకీయ పార్టీలు దాదాపు రూ.1500కోట్లు విరాళాలుగా సేకరించినట్లు ఏడీఆర్ (అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫామ్స్) వెల్లడించింది. దీనికి సంబంధించిన నివేదికను విడుదల చేసింది. అంత మొత్తంలో విరాళాలు సేకరించినప్పటికీ.. ఖర్చు చేసింది మాత్రం రూ.494కోట్లు మాత్రమే. ఐదు జాతీయ, 16 ప్రాంతీయ పార్టీలు గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్, ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం రూ.1500కోట్ల విరాళాలను సేకరించాయి. ఎన్నికల ప్రచారానికి ఎంతమేర విరాళాల సేకరించాం, ఎంతవరకు ఖర్చు చేశామనే దానికి సంబంధించిన వివరాలను రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. దీని ప్రకారమే ఏడీఆర్ ఈ జాబితాను రూపొందించింది. ఐదు రాష్ట్రాల ఎన్నికల కోసం జాతీయ పార్టీలన్నీ రూ.1,314.29కోట్లు వసూలు చేయగా.. రూ.328.66కోట్లు ఖర్చు చేశాయి. వీటిలో భాజపాకు ఎక్కువగా రూ.1,214.46కోట్లు వచ్చాయి. ఇక 16 రాజకీయ పార్టీలకురూ.189కోట్లు విరాళాలు రాగా రూ.166కోట్లు ఖర్చు చేశారు. ఆరు ప్రాంతీయ పార్టీలు ఎన్నికల కోసం ఎంత ఖర్చు చేశాయనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. నగదు, చెక్కులు, డిమాండ్ డ్రాఫ్టుల రూపంలో రాజకీయ పార్టీలకు విరాళాలు వచ్చాయి. వీటిని ప్రచారానికి, రవాణా ఖర్చులతో పాటు ఇతర ఖర్చుల కోసం ఉపయోగించారు.



సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం | శనివారం 17-2-2018

వర్మ అరెస్ట్‌కు రంగం సిద్ధమా?

వివాదాలతో నిత్యం మునిగి తేలే సినీ రంగ ప్రముఖుడు రాంగోపాల్ వర్మ అరెస్ట్ కు రంగం సిద్ధమైందా? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. పలు వివాదాస్పద అంశాల్ని టచ్ చేసినప్పటికీ ఎప్పుడూ లేని రీతిలో చట్టపరమైన చర్యలు వర్మను చుట్టుముట్టనున్నాయా? అన్నది ఇప్పుడు ప్రశ్నగా మారింది. కొన్ని మీడియా వర్గాల సమాచారం ప్రకారం వర్మ అరెస్ట్ కు రంగం సిద్ధం చేసినట్లుగా చెబుతున్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే స్వచ్ఛ విశాఖ సాధ్యం

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్

బీవీకే కళాశాలలో స్వచ్ సర్వేక్షన్ పౌరుల అభిప్రాయ అవగాహన కార్యక్రమం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : విశాఖ నగరాన్ని స్వచ్ఛ విశాఖగా, సుందరనగరంగా తీర్చిదిద్దేందుకు అందరి సహకారంతో ముందుకెళ్లాలని జీవీఎంసీ కమిషనర్ హరి నారాయణ్ పిలుపునిచ్చారు. ద్వారకానగర్‌లోని బీవీకే కళాశాలలో గురువారం స్వచ్ సర్వేక్షన్-2018లో భాగంగా పౌరుల అభిప్రాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రోజుకి వెయ్యి టన్నుల చెత్తను డంపింగ్ యార్డులో వేస్తున్నారని, ఇళ్లలో నుంచి వచ్చే చెత్త దాదాపు 450 టన్నులు ఉంటుందన్నారు. విజ్ఞాన వంతులు రోడ్లపై చెత్తలు వేస్తుంటే చదువుకోలేనివారు రాత్రుళ్లు చెత్త తీస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. తడి, పొడి చెత్తను వేరుగా వేయాలని, దీనిపై విద్యార్థులు తెలుసుకుని శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సర్వేలో ప్రజాభిప్రాయ సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన దృష్ట్యా ఇప్పటికే దాదాపు 99 వేల మంది ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. నగర జనాభాకు అనుగుణంగా నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దేందుకు అధికారులు, ప్రజలు ఒక కుటుంబంగా ఏర్పడి కృషి చేయాలన్నారు. ప్రొఫెసర్ బాలమోహన్‌దాస్ మాట్లా డుతూ పారిశుద్ధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిది అని, రోడ్లపై చెత్త ఉండటం వల్ల మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే ప్రమాదం కూడా ఉందని తెలి పారు. చైతన్య స్రవంతి సంస్థ అధ్యక్షురాలు షీరిన్ రెహ్మాన్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీవీకే కళాశాల ప్రిన్సి పాల్ నాగేశ్వరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా షీరిన్ రెహ్మాన్ మాట్లాడుతూ మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే స్వచ్ఛనగరంగా మారుతుంద న్నారు. స్వచ్ఛ విశాఖకు అంతా నడుంబిగించాలన్నారు. పరిశుభ్రమైన, ఆరో గ్యవంతమైన విశాఖను ఆవిష్కరించి నిజం చేసి చూపించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అంబాసిడర్స్ వి.వి.రమణ మూర్తి, పి.ఎల్.కె.మూర్తి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.






మహ శివరాత్రిని పురష్కరించుకుని మలేషియాలోని మలేషియా తెలుగు ఫౌండేషన్ దాతో ఆర్ కాంతారావు ఆకునాయుడు ఆధ్వర్యంలో ఇల్లులేని నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిప్యూటీ ఫెడరల్ మినిస్టర్ సెక్రటరీ సత్య, మలేషియా ఇండియన్ కాంగ్రెస్ సభ్యులు సుబ్రమణ్యం మలేషియా తెలుగు ఫౌండేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.


ఐటెం గాళ్ లా తయారవుతున్న ఐశ్వర్యం




కలకాలం స్టార్డమ్ ఉండాలంటే ఉండదు. అలాగే అందం కూడా శాశ్వతం కాదు. కాని ఏదో ఒకటి చేసైనా కూడా అందాలను తమ ఐశర్యంగా కలకాలం మార్చుకోవాలని చూస్తుంటారు శ్రీదేవి వంటి భామలు. ఇక మరో భామ ఐశ్వర్య రాయ్ అయితే.. వయస్సు 44 టచ్ అవుతున్నా కూడా.. అమ్మడు ఇంకా మిస్ వరల్డ్ తరహాలోనే తన హవా చాటాలని చూస్తుంటుంది. ఈ మధ్యకాలంలో కాస్త క్లీవేజ్ షో తాలూకు ఎక్స్ పోజింగ్ తగ్గించేదేమో కాని.. ఇప్పుడు మాత్రం మళ్ళీ షురూ చేసింది ఐశర్వ రాయ్. అమ్మడు పెళ్ళయి కూతురు పుట్టాక కొన్నాళ్ళు గ్లామర్ గేటును మూసేసింది. కాని కాన్స్ చలనచిత్రోత్సవం రెడ్ కార్పెట్ లో మాత్రం ఈమె గ్లామర్ సందడి మళ్ళీ మొదలైంది. అదిగో గత రాత్రి ఫెమీనా బ్యూటి అవార్డ్స్ కార్యక్రమం రెడ్ కార్పెట్ పై కూడా అమ్మడు అలా భారీ క్లీవేజ్ ను ఆరబోస్తూ వయ్యారంగా నడిచొచ్చింది. అయితే ఈమె గ్లామర్ షో ను అందరూ ఆస్వాదిస్తున్నారా? నిజానికి లేటు వయస్సులో అటెన్షన్ కోసం ఐటం బాంబ్ మలైకా అరోరా ఎంత కష్టపడుతుందో తెలిసిందే. ఎందుకంటే అమ్మడు జిమ్ములో కండలు కరిగించి.. కురచ దుస్తుల్లో ఒంపుసొంపులను ఆరబోస్తూ క్లీవేజ్ క్వీన్ అంటూ పేరు తెచ్చుకుంది. చూస్తుంటే ఇప్పుడు ఆమె తరహాలో ఐశ్వర్య రాయ్ కూడా అందాలను ఆరబోస్తూ తన స్థాయిని దిగజార్చుకుంటోంది అంటూ సెటైర్లు పడుతున్నాయి.

నేడే బహుబలికి మహామస్తకాభిషేకం







కర్ణాటక రాష్ట్రంలో హసన్ జిల్లా వింధ్యగిరి పర్వతం మీద వెలసిన జైను మహాముని కోమటేశ్వరుడికి ప్రతి 12సంవత్సరము లకొకసారి మహామస్తకాభిషేకంను ఈ రోజునుండి తొమ్మిది (9) రోజులు అతి వైభవంగా నిర్వహిస్తారు. ఈ వైభవంలో పాల్గొనడానికి దేశ విశేలనుండి అధిక సంఖ్యలో జైన మతస్తులతో పాటు పర్యాటకులు భారి సంఖ్యలో పాల్గొంటారు. ఈ అభిషేకాన్ని నీరు, పాలు, నెయ్యి, పెరుగు, తేనెతో పాటు గంధము, పలు ఔషదద్రవ్యాలు మొద లైనవి వినియోగిస్తారు. ఈ ఉత్సవాలను మన రాష్ట్రపతి రామనాథ్‌కోవింద ఘనంగా ప్రారంభించారు. బహుబలి ఏకరాతి విగ్రహం 17 మీటర్ల ఎత్తుతో చూపరులకు ఎంతో ఆకట్టుకుంటుంది. దీనిని 983 (ఎ.డి) సంవత్సరములో నిర్మించబడినది. అప్పటికి అచ్చట జైనమతం వ్యాప్తిలో ఉంది. బహుబలి గురించి చరిత్రలోనికి వెళ్తే, ఈయన జైనుల మొదటి గురువైన ఆదీనాథ్‌ముని రెండవ కుమారుడు జైను గురువులను తీర్థాంతకారులు అని పిలుస్తారు. ఆదినాథ్ ఇక్ష్వాకు వంశమునకు చెందిన వాడు అయోధ్యను రాజధానిగా చేసుకొని పాలించెవారు. ఈయను వృషభనాధుడుగా పిలుచేవారు. ఆయ నకు సునందా దేవి, యసస్వతి అని ఇద్దరు భార్యలు. ఈయనకు భరతుడు, బహుబలి అనే ఇద్దరు పుత్రులు, బహుబలి రెండవ కుమారుడు ఇతను ఒక రాజ్యమేలుతున్నప్పుడు జీవితం మీద విరక్తి చెంది సన్యాసం తీసుకొని వింధ్యగిరి పర్వతం మీద నిలబడి ధ్యానం లోనికి పోయాడట. అప్పట్లో అతని కాళ్ళకు తీగెపొదలు అళ్ళుకున్నాయట. అచ్చటనే సంవత్సర కాలంలో కేవల జ్ఞానము (మోక్షము) పొంది స్థిరపడిపోయాడట. అప్పట్లో ఆ ప్రాం తము జైనుల పరిపాలనలో వుందట. ఈ బహుబలి విగ్రహం ప్రపంచంలోని ఎత్తైన ఏకరాతి విగ్రహంగా పేరొం దినది. ఈ వింధ్యగిరి పర్వతానికి ఎదురుగా చంద్రగిరి అనే పర్వతం మీదగాక జైనుల మత గురువులు విగ్రహాలు వెలసివున్నాయి. ఈ ప్రాంతమంతా జైనుమతస్తులే నివసిస్తున్నారు. ఈ రెండు కొం డల మధ్య పెద్ద కొలను ఉంది. ఈ మహామస్తకాభిషేకం నిర్వా హణ సమయంలో ముఖ్యంగా బహుబలి శిరస్సు మీద నుండి పలు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేస్తారు. మిగతా రోజులలో బహుబలికి పాద పూజ మాత్రమే చేస్తారు. ప్రతిరోజు వేల సంఖ్యలో విదేశీయాత్రికులతో పాటు ఎంతో మంది బహుబలిని దర్శించుకుంటారు. ఇటీవల కాలంలో అభిషేకంలో పాలు, నెయ్యి, తేనె మొదలైనవి వాడకం తగ్గించి మిగతా సుగంద ద్రవ్యాలతో అభిషేకం చేస్తున్నారు. బహుబలి విగ్రహానికి హనికలగ వచ్చునని పరిరక్షకుల సూచనతో అభిషేకం నిర్వహిస్తున్నారు. ఈ గోమటేశ్వరుడిని చేరుకోవడానికి 700 మెట్లు ఎక్కి కొండపైకి పోవ లసివస్తుంది. వృద్ధులు, ఎక్కలేని వారికి డోలి సౌకర్యం కలదు. ఈ ప్రదేశం చేరుకోడానికి ముఖ్యంగా బెంగుళూరు నుండి అతి సులువుగా చేరుకోవచ్చును.

-గర్నెపూడి సూర్యనారాయణ

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832